# ప్రజాక్షేత్రం
PRAJA KSHETRAM
ప్రతీ క్షణం.. ప్రజల పక్షం



రిపోర్టర్లు కావలెను
ప్రజాక్షేత్రం
కాల్ : 9177920459



సంపుటి: 01 | సంచిక: 341 | హైదరాబాద్ | గురువారం | 29-05-2025 | పేజీలు: 08


## రైతులకు గుడ్‌న్యూస్.. 51 కోట్లు విడుదల

వడగళ్ల వానలతో 5,528 ఎకరాల్లో పంట నష్టం

41,361 మంది రైతులు ప్రభావితం

రూ.51.528 కోట్లు మంజూరు చేసిన ప్రభుత్వం



2

## రైతు భరోసాపై కీలక ప్రకటన.. అకౌంట్లో డబ్బులు అప్పుడే.!

ఆర్థిక సంక్షోభాన్ని దాటిన తెలంగాణ రైతులకు రూ.33 వేల కోట్లు మద్దతు

దేశంలోనే అధికంగా ధాన్యం సేకరించిన రాష్ట్రంగా తెలంగాణ : మంత్రి తుమ్మల

2

## కాళేశ్వరం నోటీసులపై కేసీఆర్. హరీష్‌రావు మధ్య మంతనాలు..

కమిషన్ నోటీసులపై ముందస్తు వ్యూహరచనలో కేసీఆర్

విజిలెన్స్, NDSA నివేదికలపై సమగ్ర అవగాహన కోసం హరీష్‌తో చర్చలు

ఇంజనీర్ల ఫోన్ సంభాషణలతో కమిషన్ విచారణకు ఏర్పాట్లు



2

## ఐఏఎస్ బదిలీల జాబితా ఖరారు!

ధృవీకరించిన సీఎంవో వర్గాలు | జూన్ 6 లోపు కలెక్టర్ల

నెల నుంచి ఊరిస్తున్న బదిలీలు | బదిలీలకు రంగం సిద్ధం



2

# ఎన్డీఎస్ఏ నివేదిక కాదు ఎన్డీయే నివేదిక

మేడిగడ్డ బ్యారేజీపై ఎన్డీఎస్ఏ నివేదిక బూటకమని తేలిపోయింది

ఎన్ని కుట్రలు సృష్టించినా ఎప్పటికీ వాస్తవమే నిలుస్తుంది

కేసీఆర్ గారు దూరదృష్టి గల నాయకుడు

ఎన్డీఎస్ఏ నివేదికపై ఎక్స్‌లో కేటీఆర్ ట్వీట్





2

# సీఎం పదవి ఆకాశం నుంచి ఊడిపడిందా?

కులం వల్ల ఎవరికి సమాజంలో గుర్తింపు రాలేదు..

15 నుంచి 25 ఏళ్ల వయస్సులో తప్పుదోవ పట్టొద్దు..

ప్రజా ప్రభుత్వంలో దళిత బిడ్డలకు పట్టంకట్టాం..

కులం వల్ల ఎవరికి గుర్తింపు రాలేదు: సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్ మే 26(ప్రజాక్షేత్రం):

ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థుల చదువులు వద్దని కులవృత్తులు చేసుకోవాలని మాత్రమే గత పాలకులు భావించారని అందుకే దళితులు చెప్పులు కుట్టుకోవాలని, బలహీన వర్గాలు చేపలు పట్టాలని, ట్రైబల్స్ పందులు పెంచుకోవాలంటూ పథకాలు తెచ్చారు తప్ప మీకు చదువులు చెప్పిస్తాం, మీకు రాజ్యాధికారం ఇస్తాం, మీకు రాజ్యనిర్మాణంలో భాగస్వాములను చేస్తామని చెప్పలేదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ వస్తే ఉద్యోగాలు వస్తాయని భావించిన యువత ఆశపై గత ప్రభుత్వం నీళ్లు చల్లిందని ధ్వజమెత్తారు. మాజీ సీఎం తన ఇంట్లో వాళ్లు ఒక చోట ఓడిపోతే మరొచోట పదవులు ఇచ్చుకున్నారు గానీ రాష్ట్రంలోని పేదలకు మాత్రం ఉద్యోగాలు ఇవ్వలేదని ధ్వజమెత్తారు. పీజీలు చేసిన యువకులు జీవితంలో విలువైన కాలాన్ని కోల్పోయారన్నారు. ఎస్సీ గురుకులాల్లో టెన్త్, ఇంటర్ చదివి రాష్ట్ర స్థాయిలో ప్రతిభ ప్రదర్శించిన విద్యార్థులకు ఇవాళ బంజారాహిల్స్ లోని బాబూ జగ్జీవన్ రామ్ భవన్ లో సీఎం బహుమతులు అందజేశారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రి పొన్నం ప్రభాకర్ తదితరులు హాజరైన ఈ కార్యక్రమంలో గత పాలకులపై సీఎం విమర్శలు గుప్పించారు.

**నోటికాడికి వచ్చిన ముద్ద లాగేసే కుట్ర:**

దాదాపు రూ. 25 వేల కోట్లు ఖర్చు పెట్టి రెసిడెన్షియల్ స్కూల్స్ కడుతుంటే ఇంత వెచ్చించి నిర్మాణం చేయాల్సిన అవసరం ఉందా అని ఓ రాజకీయ పార్టీకి సంబంధించిన పత్రిక రాసిందని సీఎం అన్నారు. ఈ ప్రభుత్వం ఏర్పడిన 15 నెలల్లోనే 59 వేల ప్రభుత్వ ఉద్యోగాలు

మిగతా 2వ పేజీలో

## నా పేరుతో పద్మశ్రీ వచ్చినా.. ఇది ఉద్యమకారులందరికీ దక్కిన గౌరవం!

ఇది ఉద్యమకారులందరికీ దక్కిన గౌరవం

ఎమ్మార్పీఎస్‌ది ముప్పై ఏళ్ల పోరాటం

అవార్డును గౌరవంగానే కాదు బాధ్యతగా ఫీల్ అవుతున్నాం

పరిష్కారం కాని సమస్యల కోసం భవిష్యత్ ప్రయాణం ఉంటుంది



న్యూఢిల్లీ మే 28(ప్రజాక్షేత్రం):

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా పద్మశ్రీ పురస్కారం అందుకోవడం గర్వంగా ఉందని.. ఈ అవార్డు ఉద్యమాలకు దక్కిన గుర్తింపుగా భావిస్తున్నానని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు, పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. పద్మశ్రీ పురస్కారం

మిగతా 2వ పేజీలో


## నక్సల్ రహితంగా బస్తర్

- ఎల్‌డబ్ల్యూఈ జాబితా నుంచి బస్తర్ పేరు తొలగింపు
- ప్రస్తుతం ఈ ప్రదేశంలో శాంతి పునరుద్ధరణ
- ఇది బస్తర్‌కు ఒక చారిత్రాత్మక విజయం

ఛత్తీస్‌ఘఢ్ మే 26(ప్రజాక్షేత్రం):

ఛత్తీస్‌ఘఢ్ రాష్ట్రం బస్తర్ జిల్లాను నక్సల్ ప్రభావిత ప్రాంతాల జాబితా నుంచి తొలగిస్తూ..

మిగతా 2వ పేజీలో




## ప్రభుత్వ ఆసుపత్రిలో కలెక్టర్ సతీమణి ప్రసవం..

హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు!

ప్రభుత్వ ఆసుపత్రిలో కలెక్టర్ సతీమణి ప్రసవం

పండండి మగబిడ్డకి జన్మనిచ్చిన కొత్తగూడెం జిల్లా కలెక్టర్ సతీమణి

కొన్ని నెలలుగా ప్రభుత్వ ఆసుపత్రిలోనే పరీక్షలు




2

## నా పేరుతో పద్మశ్రీ వచ్చినా.. ఇది ఉద్యమకారులందరికీ దక్కిన గౌరవం!

మొదటిపేజీ తదువాయి

ఎమ్మార్పీఎస్ శ్రేణులు, ఉద్యమానికి దక్కిన గౌరవమని, జాతికి అండగా ఉన్న సమాజానికి వచ్చిన గుర్తింపుగా భావిస్తున్నామని అన్నారు. లక్ష్యం కోసం పనిచేస్తే గుర్తింపు, గౌరవం వస్తుందనడానికి తనకు వచ్చిన పురస్కారమే నిదర్శనమని మంద కృష్ణ అన్నారు.

**బాధ్యత మరింత పెంచింది..**

కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని మోదీ, వెంకయ్య నాయుడు, కిషన్ రెడ్డి, చంద్రబాబు.. వర్గీకరణ లక్ష్యానికి చేయూతనిచ్చిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నానని మంద కృష్ణ అన్నారు. పద్మశ్రీ పురస్కారం తన బాధ్యతను మరింత పెంచిందని, సమాజానికి రుణపడి ఉన్నామని, ఎమ్మార్పీఎస్ లక్ష్యం వర్గీకరణ అయినప్పటికీ సమాజం కోసం అనేక పోరాటాలు చేస్తున్నామని అన్నారు. కులాలు, మతాలు, రాజకీయాలకు సంబంధం లేకుండా స్వతంత్ర్యం అనంతరం అపరిష్కృతంగా ఉన్న అంశాలపై దృష్టి పెడతామన్నారు. ప్రజా ఆకాంక్షలకు అణుగుణంగా ముందుకు వెళతామని, మేధావులు, సంఘాలు, రాజకీయ వర్గాలతో చర్చించి భవిష్యత్ అజెండా రూపొందించుకుని ముందుకు వెళతామని స్పష్టం చేశారు. దేశంలో పెండింగ్ సమస్యలపై పోరాడతామని, ఆర్ఎస్ఎస్ నుంచి ఎర్రజెండా మేధావుల వరకు అందరితో చర్చించి నిర్ణయం తీసుకుంటామని మంద కృష్ణ మాదిగ స్పష్టం చేశారు. కాగా రాష్ట్రపతి భవన్‌లో పద్మ పురస్కారాల రెండో విడత ప్రదానోత్సవం మంగళవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ నుంచి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణ మాదిగ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా పద్మశ్రీ అవార్డును అందుకున్నారు. సామాజిక కార్యకర్త, రాజకీయ నాయకుడైన మందకృష్ణ మాదిగ తన అవిశ్రాంత పోరాటంతో ఎస్సీ ఉపవర్గీకరణను కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు ఆమోదించడంలో కీలకపాత్ర పోషించారని అవార్డుతోపాటు అందజేసిన ప్రశంసాపత్రంలో రాష్ట్రపతి భవన్ పేర్కొంది.

## నక్సల్ రహితంగా బస్తర్

మొదటిపేజీ తదువాయి

కేంద్ర ప్రభుత్వ నిర్ణయం తీసుకుంది. ఇది ఛత్తీస్‌ఘఢ్ రాష్ట్రానికి, ముఖ్యంగా బస్తర్‌కు ఒక చారిత్రాత్మక విజయంగా పరిగణించబడుతుంది. గత కొన్ని ఏళ్లుగా భద్రతా దళాలు, రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక ప్రజల ఉమ్మడి ప్రయత్నాల కారణంగా బస్తర్‌లో నక్సలైట్ల ఏరివేత సమర్థవంతంగా ముగిసింది. ఈ ప్రాంతంలో ప్రస్తుతం శాంతి పునరుద్ధరించబడింది.

ప్రస్తుతం బస్తర్ జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు నక్సలిజాన్ని రూపు మాపేందుకు సహాయపడ్డాయి. రోడ్డు నిర్మాణం, విద్య, ఆరోగ్య సేవలు, పరిపాలన క్రియాశీలత బస్తర్‌ను నక్సలిజం నుంచి బయటకు తీసుకురావడంలో ముఖ్యమైన పాత్ర పోషించాయి. లెఫ్ట్ వింగ్ ఎక్స్‌ట్రీమిజం జాబితా నుంచి ఈ జిల్లా పేరును తొలగించడంతో ఈ ప్రాంతంలో పెట్టుబడులు, అభివృద్ధికి కొత్త ఉత్సాహాన్ని ఇస్తుందని భావిస్తున్నారు. ఇది బస్తర్ ఇమేజ్‌ను మార్చడమే కాకుండా, ఉపాధి, పర్యాటక అవకాశాలను కూడా పెంచుతుంది. ఈ నిర్ణయం బస్తర్ ప్రజలకు గర్వకారణమని, రాబోయే కాలంలో శాశ్వత శాంతి, పురోగతి వైపు సాధిస్తుందని భావిస్తున్నారు.

.. గత నెలలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈ ప్రాంతం గురించి ప్రస్తావించారు. "బస్తర్‌లో బుల్లెట్లు, బాంబులు పేల్చిన రోజులు పోయాయి. నక్సలైట్ సోదరులు ఆయుధాలు విడిచిపెట్టి జనజీవన స్రవంతిలో చేరాలని నేను కోరుతున్నాను. మీరు మా సొంత ప్రజలు. ఒక నక్సలైట్ చనిపోతే ఎవరూ సంతోషంగా ఉండరు. ఆయుధాలు పట్టడం ద్వారా మీరు మీ గిరిజన సోదరులు, సోదరీమణుల అభివృద్ధిని ఆపలేరు. అభివృద్ధి ప్రక్రియలో భాగమైన లొంగిపోయిన నక్సలైట్లకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి పూర్తి రక్షణ లభిస్తుందని మంత్రి హామీ ఇచ్చారు. ఈ ప్రాంతానికి అభివృద్ధి అవసర. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఐదేళ్లలో బస్తర్‌కు అన్నీ ఇవ్వాలని కోరుకుంటున్నారు. బస్తర్ 50 సంవత్సరాలుగా అభివృద్ధిని చూడలేదు. కానీ పిల్లలు పాఠశాలకు వెళ్లినప్పుడు, మండల్లలో ఆరోగ్య సౌకర్యాలు ఉన్నప్పుడు, ప్రతి వ్యక్తికి ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఆరోగ్య బీమా ఉన్నప్పుడు మాత్రమే ఇది జరుగుతుంది. అయితే ఇది బస్తర్ ప్రజలు వారి ఇళ్లను, గ్రామాలను నక్సలైట్ రహితంగా మార్చాలని నిర్ణయించుకున్నప్పుడే అభివృద్ధి జరుగుతుంది" అని అమిత్ షా పేర్కొన్నారు.

## ఎన్డీఎస్ఏ నివేదిక కాదు ఎన్డీయే నివేదిక

- మేడిగడ్డ బ్యారేజీపై ఎన్డీఎస్ఏ నివేదిక బూటకమని తేలిపోయింది
- ఎన్ని కుట్రలు సృష్టించినా ఎప్పటికీ వాస్తవమే నిలుస్తుంది
- కేసీఆర్ గారు దూరదృష్టి గల నాయకుడు
- ఎన్డీఎస్ఏ నివేదికపై ఎక్స్‌లో కేటీఆర్ ట్వీట్





**హైదరాబాద్ మే 28(ప్రజాక్షేత్రం):**

మేడిగడ్డ బ్యారేజీపై ఎన్డీఎస్ఏ ఇచ్చిన నివేదిక అంతా బూటకమని ఇప్పటిదాకా బీఆర్ఎస్ చెబుతున్న మాటే అక్షరాలా నిజమని తేలిపోయింది అని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కనీస పరీక్షలు నిర్వహించకుండా ఎన్డీఎస్ఏ తుది రిపోర్టు ఎలా ఇస్తుందని ప్రపంచ ప్రఖ్యాత నిర్మాణ సంస్థ ఎల్ అండ్ టీ సూటిగా ప్రశ్నించడంతో ఈ నివేదిక తప్పులతడక అని రుజువైపోయిందని కేటీఆర్ పేర్కొన్నారు.

క్షేత్రస్థాయిలో కనీస పరీక్షలు చేయకుండానే ఎన్డీఎస్ఏ ఇచ్చిన నివేదికను ఎల్ అండ్ టీ పూర్తిగా తిరస్కరించడం రాష్ట్రంలోని కాంగ్రెస్ సర్కారుకు, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి పూర్తిగా చెంపపెట్టు లాంటిదే. నాడు అసెంబ్లీ ఎన్నికల వేళ గంటల వ్యవధిలో ఇచ్చిన ప్రాథమిక నివేదికను మొదలుకుని, ఏడాదిన్నర దాకా సాగదీసి ఇటీవల ఇచ్చిన తుది నివేదిక వరకూ రెండింటిలోనూ అడుగడుగునా వ్యత్యాసాలు, పొంతనలేని అంశాలుండటం రిపోర్టు డొల్లతనాన్ని బయటపెట్టింది. ఇలాంటి పనికిరాని రిపోర్టును పట్టుకుని ఎన్డీఎస్ఏ నివేదికనే తమకు ప్రామాణికమని ముఖ్యమంత్రి రేవంత్, రాష్ట్ర ప్రభుత్వం చెప్పడం వారి అసమర్థతకు, చేతకానితనానికి, దివాలాకోరు విధానాలకు నిదర్శనం అని కేటీఆర్ పేర్కొన్నారు.

కేసీఆర్ పేరొస్తుందనే రాజకీయ కక్షతో ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు అయిన కాళేశ్వరంను పక్కనపెట్టి సీఎం రేవంత్ క్షమించరాని పాపం చేశారు. ఇప్పటికే ముఖ్యమంత్రి నిర్వాకం వల్ల ఏడాదిన్నరగా రాష్ట్రంలోని లక్షలాది ఎకరాల్లో పంటలు ఎండగొట్టి, 500 మందికి పైగా అన్నదాతలు ఆత్మహత్యలకు కారణమయ్యారు. పోలవరం ప్రాజెక్టులో డయాఫ్రం వాల్ కొట్టుకుపోయినా శరవేగంగా పునరుద్ధరించిన సంగతి మరిచిపోయి, మేడిగడ్డ విషయంలో మాత్రం 18 నెలలుగా మొత్తం ప్రాజెక్టునే కోల్డ్ స్టోరేజీలోకి నెట్టడం అత్యంత దుర్మార్గం అని కేటీఆర్ మండిపడ్డారు.

నాడు అసెంబ్లీ ఎన్నికల వేళ బీఆర్ఎస్‌పై బురదజల్లేందుకు కుట్రలు చేసిన కాంగ్రెస్ - బీజేపీ, ఇటీవల బీఆర్ఎస్ రజతోత్సవ సభను దెబ్బతీయాలన్న కుతంత్రాలతోనే తుది నివేదిక పేరిట నయా డ్రామాకు తెరతీశారు. ప్రాజెక్టు ప్రణాళికల నుంచి నిర్మాణ నాణ్యత వరకూ అడుగడుగునా ఎక్కడా రాజీ పడకుండా కట్టిన ప్రాజెక్టుపై బురదజల్లడం మాని, ఇకనైనా ఎల్ అండ్ టీ అభ్యంతరాలకు ప్రభుత్వం, ఎన్డీఎస్ఏ సమాధానం చెప్పాలి. ఎన్డీఎస్ఏ వాదనలన్నీ తప్పుల తడక అని తేలిపోయిన నేపథ్యంలో.. దీన్ని కుంటిసాకుగా చూపి దాటవేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర రైతులకు బేషరతుగా క్షమాపణ చెప్పాలి. ఇకనైనా పోలవరం తరహాలో పునరుద్ధరణ చర్యలు చేపట్టి తెలంగాణ రైతుల సాగునీటి కష్టాలను తీర్చాలి. లేకపోతే అన్నదాతల ఆగ్రహానికి ముఖ్యమంత్రితోపాటు కాంగ్రెస్ - బీజేపీల కుట్ర రాజకీయాలకు తెలంగాణ రైతులు తగిన గుణపాఠం చెప్పడం ఖాయం అని కేటీఆర్ అన్నారు. జై కిసాన్.. జై కాళేశ్వరం.. జై తెలంగాణ అని కేటీఆర్ నినదించారు.

# సీఎం పదవి ఆకాశం నుంచి ఊడిపడిందా?

మొదటిపేజీ తదువాయి



భర్తీ చేసిందని అధికారంలోకి వచ్చిన తొలి యేడాదిలోనే ఇన్ని ఉద్యోగులు ఇచ్చిన ఏ ముఖ్యమంత్రి, ఏ ప్రభుత్వమైనా ఉంటే వారు విధించే ఏ శిక్షకైనా నేను, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సిద్ధం అని చాలెంజ్ చేశారు. ఇంకా ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్న యువత సంఖ్య లక్షల్లో ఉంది. ఉద్యోగాల భర్తీ త్వరగా పూర్తయితే ఉద్యోగం రానివారు మరో పని చూసుకుంటారన్నారు. ఉద్యోగాల భర్తీ త్వరగా జరగకుండా కొందరు కుట్రలు చేస్తున్నారని, గత ప్రభుత్వంలో గ్రూప్ 1 పరీక్షలు పెట్టి వాటి ప్రశ్నాపత్రాలు జిరాక్స్ సెంటర్లలో పల్లీ బఠాణీల్లా అమ్ముకుని వారికి కావాల్సిన వారినే పాస్ చేయించుకున్నారని ఆరోపించారు. అలాంటి వారిని అరెస్టు చేసి ఆ పరీక్షలను రద్దు చేసి కొత్త పరీక్షలు నిర్వహించామన్నారు. పరీక్షలు, ఫలితాలు వెలువరించి నియామక పత్రాలు ఇద్దామనుకున్న సమయంలో కోర్టుల్లో రాజకీయ కేసులు వేసి ఉద్యోగాల భర్తీని అడ్డుకుంటున్నారని ధ్వజమెత్తారు. నోటికాడికి వచ్చిన ముద్ద లాక్కున్నట్లుగా కేసులు వేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రూప్స్ ఉద్యోగాల నియామకాలను పారదర్శకంగా నిర్వహిస్తుంటే గతంలో పదేళ్లు పరీక్షలు నిర్వహిచని పార్టీలో ఇవాళ నియామకాలను అడ్డుకోవాలని చూస్తున్నాయన్నారు. ఉద్యోగాలకు అడ్డుకుంటున్న వారిని ప్రజలు నిలదీయాలని పిలుపునిచ్చారు. సివిల్స్ మెయిన్స్ కు ఎంపికైన వారికి లక్ష రూపాయలు ఇచ్చి ప్రోత్సహిస్తున్నాం. ప్రైవేట్, కార్పొరేట్ కంపెనీల్లో ఈ ఏడాది లక్ష ఉద్యోగాలు ఇచ్చాం.అయినా ఇవి సరిపోదన్నారు.

**సీఎం పదవి ఆకాశం నుంచి ఊడిపడలేదు:**

గత పదేళ్లు ముఖ్యమంత్రి ఎవరిని కలవలేదు. కానీ నేను అనునిత్యం మీకు అందుబాటులోనే ఉంటున్నాను. ఇది ప్రజాపాలనకు, దొరల పాలనకు ఇది తేడా అన్నారు. ముఖ్యమంత్రి అంటే ఆకాశం నుంచి ఊడిపడిన పదవి కాదు. అది అన్నివర్గాల ప్రజలు ఆశీర్వదించి ఇస్తే ఈ పదవి వస్తుందన్నారు. అందుకే మీ మధ్యలో ఉండి మీతో ఆలోచనలు పంచుకోవాలనుకుంటున్నన్నారు. సమాజంలోని అసమానతలు, రుగ్మతలను తొలగించి సమ సమాజాన్ని నిర్మించేందుకు పాటుపడిన వారు చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోతారని అలాంటి వారి స్ఫూర్తితో ఈ ప్రభుత్వం ఏర్పడిందని సీఎం చెప్పారు. పాలితులుగా ఉన్న ఎస్సీ, ఎస్టీలను పాలకులుగా మార్చింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రకారం రిజర్వేషన్లు అమలు చేస్తుంటున్నామన్నారు. చాలా మంది మహనీయులకు గుర్తింపు తెచ్చింది కులం కాదని చదువు మాత్రమేనన్నారు. బాగా చదువుకుంటేనే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని విద్యార్థులకు చదువు ఒక్కటై ఏకైక లక్ష్యంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా మాట్లాడిన సీఎం.. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈడబ్ల్యూఎస్ వర్గాలకు విడివిడిగా రెసిడెన్షియ్ స్కూల్స్ పెట్టడం ద్వారా విద్యార్థులలో ఆత్మన్యూనత భావం ఏర్పడుతుందన్నారు. దీనిపై ఆలోచన చేసి రాష్ట్ర ప్రభుత్వం ఈ దేశానికే ఆదర్శంగా ఉండేలా యంగ్ ఇండియా ఇండిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ విధానం తీసుకువచ్చామన్నారు. గతంలో ఎన్నడూ రాని అవాకాశాలను దళితులకు ఈ ప్రభుత్వ కల్పించిందన్నారు.

## ఐఏఎస్ బదిలీల జాబితా ఖరారు!

- నెల నుంచి ఊరిస్తున్న బదిలీలు
- జూన్ 6 లోపు కలెక్టర్ల బదిలీలకు రంగం సిద్ధం

**హైదరాబాద్ మే 28(ప్రజాక్షేత్రం):**

ఐఏఎస్‌ల బదిలీలపై నెల రోజులుగా కొనసాగుతున్న అనిశ్చితి ఒక కొలిక్కి వచ్చినట్టు తెలుస్తున్నది. వచ్చే నెల మొదటి వారంలో ఎప్పుడైనా కలెక్టర్ల బదిలీలు ఉండవచ్చని సీఎంవో వర్గాలు ధ్రువీకరించాయి. మే నెల మొదటి వారంలోనే కొన్ని ప్రధాన శాఖల హెచ్‌వోడీలు, జిల్లా కలెక్టర్ల బదిలీలు జరుగుతాయని, జాబితా కూడా సిద్ధమైందని సీఎంవో నుంచే లీకులు వచ్చాయి. కొత్త సీఎస్ బాధ్యతలు తీసుకున్న నేపథ్యంలో ఐఏఎస్‌ల బదిలీలు ఇక లాంఛనమే అనే ప్రచారం జరిగింది. తెరవెనుక ఏం జరిగిందో ఏమో గానీ ఐఏఎస్‌ల బదిలీలకు బ్రేక్ పడింది. మరోవైపు బదిలీ తప్పదనుకున్న అధికారులు అడ్మినిస్ట్రేషన్ పూర్తిగా వదిలేసినట్టు జిల్లా యంత్రాంగంలో చర్చ జరుగుతున్నది.

**సీఎం వర్సెస్ మంత్రులు**

సీఎం, మంత్రుల మధ్య నెలకొన్న అగాధమే ఐఏఎస్‌ల బదిలీల బ్రేక్‌కు కారణం అని సచివాలయ వర్గాల్లో చర్చ జరుగుతున్నది. జిల్లా అడ్మినిస్ట్రేషన్‌ను పూర్తిగా గుప్పిట్లో పెట్టుకోవాలనే ఆలోచనతో సీఎంవో కసరత్తు చేసినట్టు తెలిసింది. తమ ఆధీనంలో ఉండి పనిచేసే కలెక్టర్లను ఏరికోరి పోస్టింగుల్లో సర్దుబాటు చేసినట్టు, రాష్ట్రంలో ఏ మూలన చీమ చిటుక్కుమన్నా.. క్షణాల మీద సీఎంవోకు సమాచారం చేరవేసేంత విధేయత ఉన్న అధికారులతో జాబితా రూపొందించినట్టు సమాచారం. ఈ జాబితాకే సీఎం రేవంత్‌రెడ్డి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్టు తెలిసింది. ఈ జాబితాలోని పేర్లు బయటికి పొక్కడంతో మంత్రులు తీవ్ర ఆభ్యంతరం వ్యక్తం చేసినట్టు సమాచారం. తమ ప్రమేయం లేకుండా కలెక్టర్ల పోస్టింగు మీద ఎలా నిర్ణయం తీసుకుంటారని వారు ఎదురుతిరిగినట్టు తెలిసింది. దక్షిణ తెలంగాణలోని ఒక కలెక్టర్‌పై అవినీతి ఆరోపణలు వచ్చినప్పటికీ బదిలీల జాబితాలో సదరు వ్యక్తి పేరు లేకపోవడంతో అక్కడి నేతలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నట్టు సమాచారం.

**15 జిల్లాల కలెక్టర్ల మీద నేతల ఫిర్యాదు**

ప్రస్తుతం 15 జిల్లాల కలెక్టర్ల మీద మంత్రులు, ఎమ్మెల్యేలు ఫిర్యాదు చేసినట్టు తెలిసింది. ఈ ఫిర్యాదుల ఆధారంగానే సీఎంవో ఈ 15 మందితోపాటు, 12 మంది అదనపు కలెక్టర్లను, 10 మంది జాయింట్ కలెక్టర్లను బదిలీ చేస్తూ లిస్టు ఫైనల్ చేసినట్టు సమాచారం. నేతల అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకున్న సీఎంవో.. వారి అభిప్రాయాలు తెలుసుకోకుండా జాబితా రూపొందించినట్టు ప్రచారం జరుగుతున్నది. దీంతో మంత్రులు, ఎమ్మెల్యేలు ఎదురు తిరిగినట్టు సమాచారం. ఈ పరిస్థితిపై డోలాయమానంలో పడిన సీఎం ఇప్పటికే ఉన్న విభేదాలు మరింత పెరుగుతాయేమోనన్న ఆందోళనతో ఉన్నట్టు తెలిసింది. పోనీ మంత్రులు సూచించిన పేర్లతో బదిలీలు చేస్తే పాలనా వ్యవస్థ చేజారిపోతుందమోనని సీఎంవో భావిస్తున్నట్టు సమాచారం. సదరు అధికారులు తన మాట కాకుండా మంత్రుల మాటకే ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చే అవకాశం ఉంటుందని, అప్పుడు మరింత ఇబ్బంది ఏర్పడుతుందనే ఆలోచనలో సీఎం ఉన్నట్టు చెప్పుకుంటున్నారు.

**జిల్లాల సర్దుబాటుతో సమస్య కొలిక్కి..**

ఆయా మంత్రుల అభిప్రాయం మేరకు.. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని జిల్లాలు, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో సీఎంవో సూచించిన బదిలీలతో తుది జాబితా రూపొందించినట్టు తెలిసింది. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్‌మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, హన్మకొండ, ఖమ్మం తదితర జిల్లాల కలెక్టర్ల బదిలీలపై క్లారిటీ వచ్చినట్టు సీఎంవో వర్గాలు చెప్తున్నాయి. ఉమ్మడి వరంగల్‌లో ఇద్దరు, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఇద్దరు, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఒక్కరు ఉమ్మడి నల్లగొండ జిల్లా నుంచి ఒకరు, నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాల నుంచి ఇద్దరేసి చొప్పున కలెక్టర్లు, ఆ కింది స్థాయి అధికారులు బదిలీ అయ్యే అవకాశం ఉన్నట్టు ప్రచారం జరుగుతున్నది. జూన్ 6 లోపు కలెక్టర్ల బదిలీల ప్రక్రియ పూర్తిచేయాలని, ఇప్పుడు బదిలీ చేస్తే మళ్లీ ఏడాది, ఏడాదిన్నర వరకు ట్రాన్స్‌ఫర్ల జోలికి వెళ్లకుండా.. పూర్తిగా పాలనపైనే ఫోకస్ పెట్టే విధంగా కసరత్తు ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించినట్టు తెలిసింది.

## కాళేశ్వరం నోటీసులపై కేసీఆర్, హరీష్‌రావు మధ్య మంతనాలు..

- కమిషన్ నోటీసులపై ముందస్తు వ్యూహరచనలో కేసీఆర్
- విజిలెన్స్, NDSA నివేదికలపై సమగ్ర అవగాహన కోసం హరీష్‌తో చర్చలు
- ఇంజనీర్ల ఫోన్ సంభాషణలతో కమిషన్ విచారణకు ఏర్పాట్లు



**హైదరాబాద్ మే 28(ప్రజాక్షేత్రం):**

సిద్దిపేట జిల్లా ఎర్రవల్లిలోని ఫామ్ హౌస్‌లో బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు మూడున్నర గంటలగా సమావేశమయ్యారు. ఈ సమావేశంలో కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుపై విచారణ జరుపుతున్న కమిషన్ ఇచ్చిన నివేదిక, అందించిన నోటీసులపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ నెల 5న కమిషన్ ముందు విచారణకు హాజరుకానున్నట్లు ఇప్పటికే నిర్ణయం తీసుకున్న కేసీఆర్, ముందు జాగ్రత్తగా కమిషన్ వద్ద ఉత్పన్నమయ్యే ప్రశ్నలు, వాటికి ఇవ్వాల్సిన సమాధానాలపై హరీశ్‌రావుతో తగినంత సమాలోచనలు జరిపినట్లు సమాచారం.

విజిలెన్స్ నివేదికలో పేర్కొన్న అంశాలు, ఎక్కడా లోపాలు జరిగాయన్న విషయాలపై పూర్తిగా ఆరా తీసినట్లు, ఇది కాకుండా, (నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ) ఏం సూచించింది? బ్యారేజీ కుంగడపై సాంకేతిక కారణాలు ఏమిటన్న దానిపై పూర్తి వివరాలు తెలుసుకునే ప్రయత్నం చేసినట్లు తెలుస్తోంది. ఇప్పటికే కమిషన్ ఎదుట హాజరైన కొంతమంది రిటైర్డ్ ఇంజనీర్లతో కేసీఆర్ ఫోన్ ద్వారా మాట్లాడినట్లు, కమిషన్ అడిగిన ప్రశ్నలు ఏమిటి? ఇంజనీర్లు ఇచ్చిన సమాధానాలు ఎలా ఉన్నాయన్న విషయాలపై కూడా ఆయన చర్చించినట్లు సమాచారం.

## ప్రభుత్వ ఆసుపత్రిలో కలెక్టర్ సతీమణి ప్రసవం..

- హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు!
- ప్రభుత్వ ఆసుపత్రిలో కలెక్టర్ సతీమణి ప్రసవం
- పండండి మగ బిడ్డకి జన్మనిచ్చిన కొత్తగూడెం జిల్లా కలెక్టర్ సతీమణి
- కొన్ని నెలలుగా ప్రభుత్వ ఆసుపత్రిలోనే పరీక్షలు
- ప్రభుత్వ ఆసుపత్రిలో కలెక్టర్ సతీమణి ప్రసవం.. హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు!

**హైదరాబాద్ మే 28(ప్రజాక్షేత్రం):**

ప్రభుత్వ ఆస్పత్రుల్లో చికిత్స, ప్రసవం అంటే చాలా మంది భయపడిపోతుంటారు. ప్రభుత్వ వైద్యంపై ఇప్పటికీ కొందరిలో చిన్న చూపు కూడా ఉంది. అక్కడ వైద్య సౌకర్యాలు సరిగా ఉండవని, డాక్టర్లు సరిగా పట్టించుకోరని జనాలు అంటుంటారు. అయితే కొందరు ఉన్నతాధికారులు ప్రభుత్వ ఆస్పత్రులపై ప్రజల్లో నమ్మకం కలిగించేందుకు కృషి చేస్తుంటారు. తాజాగా ఓ జిల్లా కలెక్టర్ తన భార్య ప్రసవంను ప్రభుత్వ ఆసుపత్రిలో చేపించి.. జనాల్లో నమ్మకం పెంచే ప్రయత్నం చేశారు.

పాల్వంచ వైద్య విధాన పరిషత్ ఆసుపత్రిలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సతీమణి శ్రద్ధ జితేష్ వి పాటిల్ బుధవారం ప్రసవించారు. కలెక్టర్ సతీమణి పండండి మగ బిడ్డకి జన్మనిచ్చారు. తల్లీ, బిడ్డ ఆరోగ్యంగా ఉన్నారని డాక్టర్లు చెప్పారు. కలెక్టర్ సతీమణి గత కొన్ని నెలలుగా పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిలోనే పరీక్షలు చేయించుకున్నారు. కలెక్టర్ సతీమణి తొలి కాన్పులో కూడా మగ బిడ్డకు జన్మనిచ్చారు. కలెక్టర్ స్థాయిలో ఉండి కూడా ప్రభుత్వ ఆసుపత్రిలో సతీమణికి ప్రసవం చేయించడంపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్ చాలా మందికి ఆదర్శం అంటూ ప్రశంసలు కురిపిస్తున్నారు.

## రైతు భరోసాపై కీలక ప్రకటన.. అకౌంట్లో డబ్బులు అప్పడే.!

- ఆర్థిక సంక్షోభాన్ని దాటిన తెలంగాణ
- రైతులకు రూ.33 వేల కోట్లు మద్దతు
- దేశంలోనే అధికంగా ధాన్యం సేకరించిన రాష్ట్రంగా తెలంగాణ : మంత్రి తుమ్మల

**హైదరాబాద్ మే 28(ప్రజాక్షేత్రం):**

త్వరలోనే రైతులకు మంచి రోజులు రాబోతున్నాయని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. తెలంగాణ రాష్ట్రం చిన్నదైనా, కొత్తదైనా ఆర్థికంగా ఎదురైన సమస్యలను అధిగమించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృషి చేసిందని తెలిపారు. ఆర్థిక బాద్యతల మధ్యలోనే సీఎం రుణమాఫీ చేసినట్టు పేర్కొన్నారు. గత ఏడాది ఖరీఫ్ పంట కాలంలో రైతుల ఖాతాల్లో ఏకంగా రూ.33,000 కోట్లు జమ చేసినట్లు వెల్లడించారు. దేశంలో అత్యధికంగా ధాన్యం సేకరించిన రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని చెప్పారు. రైతులకు "రైతు భరోసా" నిధులు అనుకున్న సమయంలో అందిస్తామని హామీ ఇచ్చారు. అంతేకాకుండా, నల్గొండ జిల్లాలో పామాయిల్ పరిశ్రమ నిర్మాణం తుది దశకు చేరుకుందని, త్వరలో ప్రారంభమవుతుందని తెలిపారు.

## రైతులకు గుడ్‌న్యూస్.. 51 కోట్లు విడుదల

- వడగళ్ల వానలతో 5,528 ఎకరాల్లో పంట నష్టం
- 41,361 మంది రైతులు ప్రభావితం
- రూ.51.528 కోట్లు మంజూరు చేసిన ప్రభుత్వం

**హైదరాబాద్ మే 28(ప్రజాక్షేత్రం):**

రాష్ట్రంలో ఇటీవల కురిసిన వడగళ్ల వర్షాల కారణంగా అనేక ప్రాంతాల్లో పంటలకు భారీ నష్టం సంభవించిన విషయం తెలిసిందే. తాజాగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు వ్యవసాయశాఖ అధికారులు పంట నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక సమర్పించారు. రాష్ట్రంలోని 29 జిల్లాల్లో 41,361 మంది రైతులకు సంబంధించిన సుమారు 5,528 ఎకరాల పంటలు వర్షాల కారణంగా నష్టపోయాయని అధికారులు గుర్తించారు. ఈ నేపథ్యంలో, రాష్ట్ర ప్రభుత్వం బుధవారం రూ.51.528 కోట్ల నిధులను మంజూరు చేసింది.

ఈ నిధులను సంబంధిత విభాగాలతో సమన్వయం చేసి, త్వరలోనే నష్టపోయిన రైతుల ఖాతాల్లో జమ చేయడం కోసం చర్యలు తీసుకోవాలని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాలు జారీ చేశారు. వివిధ పంటల నష్టాన్ని పరిశీలిస్తే, రాష్ట్ర వ్యాప్తంగా వరి పంట 36,424 ఎకరాలు, మొక్కజొన్న 3,266 ఎకరాలు, జొన్న 470 ఎకరాలు, ఉద్యాన పంటలు 6,589 ఎకరాలు, ప్రత్తి 4,753 ఎకరాలు, ఇతర పంటలు 477 ఎకరాలలో వర్షాల కారణంగా నష్టం ఏర్పడినట్లు అధికారులు అంచనా వేస్తున్నారు.





## అయ్యప్ప సేవాసమితి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

**కామారెడ్డి జిల్లా,మే 28(ప్రజాక్షేత్రం):** కామారెడ్డి అయ్యప్ప దేవాలయంలో బీద వారికి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి అన్నదాత ఎర్ర రాజేష్ పాల్గొన్నారు వారి కుటుంబ సభ్యులకు అయ్యప్ప ఆశీస్సులు ఉండాలని అయ్యప్ప సేవా సమితి అధ్యక్షులు కోరుకున్నారు.సేవా సమితి ఆధ్వర్యంలో ప్రతి బుధవారం పేద పేదవారికి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ కార్యదర్శి గోనె శ్రీనివాస్,వర్కింగ్ ప్రెసిడెంట్ పట్నం రమేష్,ఓంకార్ నక్క శ్రీనివాస్ పబ్బ వేణు భాస్కర్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## అనుమతులు లేకుండా నడుస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

**బహుజన డెమొక్రటిక్ స్టూడెంట్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు వడ్ల సాయికృష్ణ**

**కామారెడ్డి జిల్లా,మే 28(ప్రజాక్షేత్రం):** కామారెడ్డి పట్టణ కేంద్రంలో విద్యాశాఖ నుంచి ఎటువంటి అనుమతులు లేకుండా నడుస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని బహుజన డెమొక్రటిక్ స్టూడెంట్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు వడ్ల సాయికృష్ణ ఈరోజు కామారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కామారెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారి డి రాజుని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా బీడీఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు వడ్ల సాయి కృష్ణ మాట్లాడుతూ కామారెడ్డి జిల్లా కేంద్రంలో గల

1)శ్లోక బ్రాంచ్ 2
2) రోజ్వుడ్ ఛాంపియన్
3)విఐపి యూనివర్సల్ స్కూల్
4) ప్రెసిడెన్సీయల్ స్కూల్
5)నారాయణ స్కూల్
6) ఆరంభ స్కూల్
7)వివేకానంద బి టాపర్స్ స్కూల్

లకు తేదీ: 22/5/2025,శుక్రవారం నాడు,ఇట్టి పాఠశాలలకు ఎటువంటి అనుమతులు లేవని కామారెడ్డి జిల్లా డీఈవో అధికారికంగా పత్రికా ప్రకటన చేయడం జరిగింది.అయినా ఈ పాఠశాలలు కామారెడ్డి జిల్లా డీఈఓ ఆదేశాలను బేఖాతరు చేస్తూ,కరపత్రాల రూపంలో వాళ్ల పిఆర్ఓ లను ,కామారెడ్డి పట్టణంలో నీ కాలనీలలో తిప్పుతూ మా పాఠశాలలకు అన్ని అనుమతులు ఉన్నాయి ,అని విద్యార్థిని,విద్యార్థుల యొక్క తల్లిదండ్రులను అసత్య ప్రచారం చేస్తూ అడ్మిషన్లు చేసుకుంటున్నారని ఇలాంటి పాఠశాలలపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు.లేనిపక్షంలో తెలంగాణ రాష్ట్ర విద్యా శాఖ మంత్రి రేవంత్ రెడ్డిని కలిసి, కామారెడ్డి జిల్లాలో జరుగుతున్న ప్రైవేటు విద్యా మాఫియా పై పూర్తి ఆధారాలతో ఆయన కలిసి అందిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో బీడీఎస్ఎఫ్ కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## తెలుగుదేశం సభ్యత్వం నమోదు కార్డులు పంపిణీ కార్యక్రమం నిర్వహించిన సోంపాళ్యం నాగభూషణం




**తనకల్లు,మే 28(ప్రజాక్షేత్రం):** మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ సూచనల మేరకు శ్రీ సత్య సాయి జిల్లా,తనకల్లు మండలం, బాలసముద్రం పంచాయతీలో 57,58,59 బూతుల్లో సభ్యత్వ నమోదు కార్డులను తనకల్లు హాస్పిటల్ గవర్నమెంట్ డెవలప్మెంట్ డైరెక్టర్ సోంపాలెం నాగభూషణం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీకి వెన్నుముక కార్యకర్తలు.వారి సంక్షేమం చూసే బాధ్యత నారా లోకేష్ బాబు తెలుగుదేశం పార్టీ సభ్యత్వం ప్రతి ఒక్కరూ చేసుకోవాలి.చేసుకున్న సభ్యులకు చనిపోతే రూ.5 లక్షల ఇన్సూరెన్స్ వచ్చే విధంగా నారా లోకేష్ బాబు ప్రతిష్టంగా తీసుకున్నారు. అదేవిధంగా 27,28,29 తేదీలలో కడపలో జరుగుతున్నటువంటి మహానాడు కార్యక్రమానికి ప్రతి ఒక్క తెలుగు దేశం పార్టీ కుటుంబ సభ్యుడు ఈ సభ్యత్వం కార్డు ట్యాగ్ వేసుకొని రావాల్సిందిగా మరి మరి కోరుచున్నాము అని తెలిపారు.ఈ కార్యక్రమంలో హాస్పిటల్ డెవలప్మెంట్ డైరెక్టర్ సోంపాలెం నాగభూషణం,మీ రాశి వేమనారాయణ,మంజుల,పిడుగు వెంకటరెడ్డి,మట్ట నాగరాజు,పులికంటి నరసింహులు,జమ్ము శివ,పెద్ద గోవిందు,నాగరాజు,పీజీ కిష్టప్ప,మహిళా నాయకురాలు జుబేద ఫెరోజా,సుమ్య నారాయణ, లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.



# ఎన్టీఆర్ జయంతిని రాష్ట్ర పండుగలా నిర్వహణకు ప్రభుత్వం జీవో విడుదల చేయడం పట్ల తెలుగు శక్తి హర్షం





- **వైసిపి కోవర్ట్ అయితే ఎన్టీఆర్ జయంతిని ప్రభుత్వ పండుగ నిర్వహించాలని పోరాటం చేస్తానా?**
- **ఎన్టీఆర్ కు తెలుగు శక్తి ఘన నివాళి**
- **చంద్రబాబు ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలి**
- **తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ ఆకాంక్ష**

**విశాఖపట్నం,మే 28(ప్రజాక్షేత్రం):** తెలుగు శక్తి ఆధ్వర్యంలో దివంగత ముఖ్యమంత్రి,తెలుగు ప్రజల ఆరాధ్య దైవం నందమూరి తారక రామారావు 102వ జయంతి నిర్వహించారు. బుధవారం ఉదయం రామకృష్ణ బీచ్ లోని ఎన్టీఆర్ నిలువెత్తు విగ్రహానికి ఆయన పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి పంచిపెట్టారు.ఈ సందర్భంగా రామ్ మీడియాతో మాట్లాడుతూ ఎన్టీఆర్ జయంతిని ప్రతి ఏటా పండుగలా నిర్వహించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా జీవో విడుదల చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.ఈ రోజున సంక్రాంతి ,దసరా దీపావళి ఒకేసారి వచ్చినట్టుగా ఉందని పేర్కొన్నారు.ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజల సంతోషానికి కారణమైన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఇదిలా ఉండగా నందమూరి తారకరామారావు జయంతిని రాష్ట్ర పండుగలా నిర్వహించాలని తెలుగు శక్తి ఎంతో ప్రయత్నం చేసిందన్నారు.తనను కొంతమంది వైసిపి కోవర్టు అని ఆరోపించినప్పటికీ కూడా తెలుగుదేశం పార్టీ పట్ల తన నిబద్ధత ఏమిటో చాటుకుంటున్నానని తెలియజేస్తూ తన తెలుగు దేశం పార్టీ సభ్యత్వం కార్డును మీడియా ముందు ప్రదర్శించారు.తను నిజంగా వైసిపి కోవర్ట్ అయితే అన్న నందమూరి తారకరామారావు జయంతిని ప్రభుత్వ పండుగ నిర్వహించాలని పోరాటం చేస్తానా? అని ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో కోడే బాబురావు,డాక్టర్ పెంటకోట త్రినాధ రావు,రావి సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.



## రైతుల్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య

**బెల్లంపల్లి,మే 28(ప్రజాక్షేత్రం):** బెల్లంపల్లి నియోజకవర్గం లోని నెన్నెల్ మండల కేంద్రంలో గొల్లపల్లి, మైలారం గ్రామపంచాయతీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రైతులు నష్టపోయి ఇబ్బందులకు గురవడం జరుగుతుందని, ప్రభుత్వం వెంటనే వరి ధాన్యం కొనుగోలు చేసి రైతుల్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని, బెల్లంపల్లి మాజీ శాసనసభ్యులు దుర్గం చిన్నయ్య డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో vబెల్లంపల్లి మాజీ శాసనసభ్యులు దుర్గం చిన్నయ్య, మండల బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు,రైతులు తదితరులు పాల్గొన్నారు.





## అభాగ్యలపాలిట ఆపద్బాంధవుడు "వాసుపల్లి"

- **కూటమి ప్రభుత్వంలో రోడ్డును పడుతున్న పేద బతుకులు**
- **తక్షణమే సంక్షేమ పథకాలు అందజేయాలి**
- **పేద కుటుంబానికి ఆసరా కల్పించిన దక్షిణ మాజీ ఎమ్మెల్యే గణేష్ కుమార్**

**విశాఖపట్నం,మే 28(ప్రజాక్షేత్రం):** కనీసం పోషణ ఖర్చులు కూడా లేని ఓ పేద కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ తక్షణ సాయం కింద రూ. 5 వేలు అందజేసి భరోసా కల్పించారు.39 వ వార్డు అధ్యకుడి ముజీబ్ ఖాన్ సమక్షంలో ఆవార్డు కోట వీధి కి చెందిన కర్రీ ఆదిలక్ష్మి,ఆమె కుమార్తె జాహ్నవి ఆశీలమెట్ట కార్యాలయంలో వాసుపల్లి ని కలిశారు.వాళ్ల ప్రస్తుత పరిస్థితి చూసి చలించిన వాసుపల్లి గణేష్ కుమార్ సూచనలు మేరకు వైజాగ్ పటం క్లబ్ ప్రెసిడెంట్,వైయస్సార్ టి యు సి అధ్యక్షుడు రాజుపాత్రుడు తో ఆమె కుమార్తెకి ఉద్యోగం, 39 వ వార్డు ముజీబ్ ఖాన్ ఇంటికి నెల సరుకులు అందిస్తామని హామీ ఇచ్చారు. అలాగే అనారోగ్య సమస్యతో బాధపడుతున్న ఆదిలక్ష్మి మూడు సంవత్సరాల నుంచి కనీసం మందులు ఖర్చులు లేక ఇబ్బంది పడుతుందన్న విషయం తెలుసుకొని ఉచితంగా అవసరమైన మందులు అందిస్తామని చెప్పి వాసుపల్లి అండగా నిలిచారు.ఈ సందర్భంగా వాసుపల్లి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఇటువంటి నిరుపేదలు కూడా సంక్షేమ పథకాలు అందుకొని కుటుంబ పోషణ గడిపే వారన్నారు. నేడు కూటమి ప్రభుత్వంలో ఆసరా కూడా ఎన్నో పేద కుటుంబాలు రోడ్డును పడుతున్నాయని వాసుపల్లి గణేష్ కుమార్ మండిపడ్డారు.చిత్తశుద్ధి ఉంటే ఇప్పటి కైనా పవన్ కళ్యాణ్ చంద్రబాబు తో పేదలకు మహిళలకు అందాల్సిన సంక్షేమ పథకాలు చేర వెయ్యాలని కోరారు.ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ ను ఎప్పుడు అమలు చేస్తారని ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో 29వ వార్డు అధ్యక్షుడు పీతల వాసు 42వ వార్డు అధ్యక్షుడు బి శెట్టి ప్రసాద్, ఆంజనేయ స్వామి టెంపుల్ చైర్మన్ వద్దాది దిలీప్,జిల్లా కార్యదర్శి గురజాపు రవి, సౌత్ సోషల్ మీడియా దేవర మహేష్, మహేష్ బాబు ఫ్యాన్స్ అధ్యక్షుడు అప్పారావు, అంబటి అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

## మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు గా రేగుంట సునీల్

**బెల్లంపల్లి,మే 28(ప్రజాక్షేత్రం):** మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు రేగుంట సునీల్ మాదిగ (ఎంహెచ్డీ) తొలి తెలంగాణ ఉద్యమకారుడు బెల్లంపల్లి తొలి మున్సిపల్ మాజీ కౌన్సిలర్ కాంపెల్లి రాజం ని రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేయడం జరిగింది.కాంపెల్లి రాజం,రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమించినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ అంబేద్కర్ దృక్పథంతో మాదిగ హక్కుల కోసం నిరంతరం పోరాడతానని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు మంచిర్యాల జిల్లా అధ్యక్షులు కడారి రమేష్ మంచిర్యాల జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్,నాతరి కిరణ్ నియోజకవర్గ ఇన్చార్జ్ కుష్ణపెల్లి రాజలింగు,బెల్లంపల్లి పట్టణ అధ్యక్షులు,కాంపెల్లి సతీష్ బెల్లంపల్లి పట్టణ ఉపాధ్యక్షులు సిరికొండ మహేందర్,పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎనగందుల నరేష్,పట్టణ ప్రధాన కార్యదర్శి గద్దల కుమార్ స్వామి,పట్టణ కార్యదర్శి కడప శంకర్,సీనియర్ నాయకులు లింగంపల్లి రాములు తదితరులు పాల్గొన్నారు.







## ఈనెల 31న గద్వాలకు తరలిరండి...

- **సీడ్ పత్తి ప్యాకెట్ పై రేట్లు పెంచి,ఫెయిల్ అయిన విత్తనాలను రీ శాంపిల్ చేయాలి.**
- **సీడ్ పత్తి రైతులపై కంపెనీలు మరియు ఆర్గనైజర్ల దోపిడీ అన్యాయం..**
- **సీడ్ పత్తి రైతుల సమస్యపై జిల్లా కలెక్టర్ కు నివేదిక అందజేస్తాం**
- **నడిగడ్డ హక్కుల పోరాట సమితి ధరూర్ మండల అధ్యక్షులు.**

**ధరూర్,మే 28(ప్రజాక్షేత్రం):** జోగులాంబ గద్వాల జిల్లాలో సీడ్ పత్తి రైతులను సీడ్ కంపెనీలు మరియు ఆర్గనైజర్లు అనేక రకాలుగా దోపిడీ చేస్తున్నారని, ఈ విషయంపై నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కి నివేదిక అందజేయడానికి జిల్లాలో ఉన్న రైతులు ఈ నెల 31న పెద్ద ఎత్తున గద్వాలకు తరలిరావాలని మండల కేంద్రంలోని నడిగడ్డ హక్కుల పోరాట సమితి కార్యాలయంలో,ధరూర్ మండల అధ్యక్షుడు నెట్టెంపాడు గోవింద్ విలేకరుల సమావేశంలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీడ్ పత్తి సాగు చేస్తున్న రైతులను కంపెనీలు మరియు ఆర్గనైజర్లు రోజుకో కొత్త నాటకానికి తెర లేపుతూ, అన్యాయంగా నట్టేట ముంచుతున్నారని,వారి దోపిడీకి అడ్డుకట్ట వేయాలని కోరారు.ప్యాకెట్ పై రేట్లు పెంచాల్సిన కంపెనీలు మరియు ఆర్గనైజర్లు రేట్లు పెంచకుండా రైతులను అన్యాయం చేస్తున్నారని అలాగే పాస్ అయిన విత్తనాలను ఫెయిల్ అయినట్లు నిర్ధారణ చేసి అనేక రకాలుగా రైతులను అప్పులపాలు చేసి కొత్త నాటకానికి తెరలేపుతున్నారని తెలిపారు. మొదటినుంచి సీడ్ పత్తి రైతుల తరపున నడిగడ్డ హక్కుల పోరాట సమితి పోరాటం చేస్తుందని,ఆర్గనైజర్ల దోపిడీ అడ్డుకట్ట వేయడానికి రైతులను మమేకం చేయడానికి ఎల్లప్పుడు ముందుంటుందని అన్నారు. నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కి కంపెనీలు మరియు ఆర్గనైజర్లు చేస్తున్న మోసాలపై, సీడ్ పత్తి రైతుల సమస్యల పరిష్కారానికై నివేదిక అందజేయడానికి ఈ నెల 31న జిల్లాలో ఉన్న రైతులు తప్పకుండా గద్వాలకు తరలిరావాలని కోరారు.ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు జమ్మన్న, ఉపాధ్యక్షులు అడవి ఆంజనేయులు,మల్దకల్, ఆంజనేయులు,మండల కార్యదర్శి రాము,నాయకులు వీరేష్,గోవిందు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారికి బంగారు కమ్మల వితరణ

**మల్దకల్,మే 28(ప్రజాక్షేత్రం):** ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో లక్ష్మీదేవి అమ్మవారికి,మల్దకల్ గ్రామానికి చెందిన నరహరి శ్రీనివాసులు శెట్టి దంపతులు రెండు గ్రాముల బంగారు కమ్మలను ఆలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు, అర్చకులకు అందజేశారు. అనంతరం వాటిని పూజలు నిర్వహించి అలంకరింపజేశారు.ఈ సందర్భంగా దాతకు స్వామి వారి శేష వస్త్రం,చరిత్ర పుస్తకం అందజేశారు.





## సోంపాళ్యం నాగభూషణం ఆధ్వర్యంలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు.

**తనకల్లు,మే 28(ప్రజాక్షేత్రం):** శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ సూచనల మేరకు కళామతల్లి ముద్దుబిడ్డ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు జయంతి కార్యక్రమము శ్రీ సత్య సాయి జిల్లా,తనకల్లు మండలం బాలసముద్రం పంచాయతీ చంద్రబాబు నాయుడు కాలనీలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో హాస్పిటల్ డెవలప్మెంట్ డైరెక్టర్ సోంపాలెం నాగభూషణం,మాజీ సర్పంచ్ గోవిందు,క్లస్టర్ ఇన్చార్జులు జరిపిటి రవి,పీజీ మల్లికార్జున, మీరాసి వేమనారాయణ,కోరే మహేష్,పులి కంటి నరసింహులు,పూజారి కిష్టన్న, శ్రీధర్ రెడ్డి,భాస్కర్ నాయక్, వెంకటేష్,కిషోర్ గౌడ్,అఖిల్ కుమార్,గణేష్,తిమ్మరాజు, మల్లెపల్లి రమేష్, విశ్వనాథ్, యశోదమ్మ,గంగులమ్మ, శంకరమ్మ,మంజుల, రామానుజులమ్మ తదితరులు పాల్గొన్నారు.



## అండర్ 18 క్రికెట్ టోర్నీ ప్రారంభం

**మంచిర్యాల మే 28(ప్రజాక్షేత్రం):**

మంచిర్యాల జిల్లా తాండూరులో ఎన్ ఎస్ యూ ఐ జనరల్ సెక్రెటరీ కోహిల్ పటేల్ ఆధ్వర్యంలో జరుగుతున్న అండర్ 18 క్రికెట్ టోర్నమెంట్ ని యువజన కాంగ్రెస్ బెల్లంపల్లి నియోజకవర్గ అధ్యక్షుడు సన్నీబాబు ప్రారంభించారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి, సాత్విక దృఢత్వానికి తోడ్పడతాయన్నారు. క్రీడాకారులు గెలుపు ఓటములను ఒకేలా తీసుకోవాలని సూచించారు.



## డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దే బాధ్యత అందరిది




**రంగారెడ్డి జిల్లా విద్యాధికారి సుశీందర్రావు**

**రాజేంద్రనగర్,మే 28 (ప్రజాక్షేత్రం ):** డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దామని తెలంగాణ రాష్ట్రాన్ని డ్రగ్స్ రైతు రాష్ట్రంగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపైనే ఉందని రంగారెడ్డి జిల్లా విద్యాధికారి సుశీందర్రావు అన్నారు.రంగారెడ్డి జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలలో విధులు నిర్వహిస్తున్న గణితము ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులకు రాజేంద్రనగర్ పట్టణంలో ఎడిఫై పాఠశాల నందు రంగారెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు రాజేంద్రనగర్ మండల విద్యాధికారి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులందరికీ ఐదు రోజుల కెపాసిటీ బిల్డింగ్ శిక్షణ శిబిరం కొనసాగుతుంది.శిక్షణ కార్యక్రమంలో భాగంగా మూడవరోజు ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారి సుశీందర్రావు హాజరై శిక్షణ కార్యక్రమాన్ని పరిశీలించారు. తెలంగాణ ప్రభుత్వ డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం లక్ష్యం కోసం ప్రస్తుత సమాజంలో విద్యార్థులు డ్రగ్స్ మహమ్మారికి లోను కాకుండా విద్యార్థులకు అవగాహన కల్పించడం కోసం ఉపాధ్యాయులందరికీ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ శిక్షణ కార్యక్రమంలో డ్రగ్స్ వాడకం వల్ల జరుగు అనర్థాలు విద్యార్థులకు తెలియజేయడం విద్యార్థులలో డ్రగ్స్ రహిత సమాజం అంశం పైన అవగాహన కల్పించడం అనే అంశంలో అంశాలతో ఉపాధ్యాయులకు పవర్ పాయింట్ ప్రదర్శన ద్వారా శిక్షణ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి సుశీందర్రావు మాట్లాడుతూ విద్యార్థులకు డ్రగ్స్ రహిత సమాజంపై అవగాహన కల్పించడం ఉపాధ్యాయుల ప్రథమ కర్తవ్యం గా పేర్కొన్నారు,విద్యార్థి దశ నుంచి డ్రగ్స్ వినియోగానికి దూరంగా ఉంచడానికి పాఠశాల నుండే విద్యార్థులలో అవగాహన కల్పించాలని డ్రగ్స్ వినియోగంపై జరిగే అనార్థాలపై విద్యార్థులకు బేషరత్తుగా తెలిసే విధంగా చర్యలు చేపట్టాలని ఇది అందరి బాధ్యత అని అన్నారు.రాబోయే రోజుల్లో డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దే బాధ్యత అందరి ఉపాధ్యాయుల పైన ఉందని జిల్లా విద్యాశాఖ అధికారి తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శంకర్ రాథోడ్,కోర్సు డైరెక్టర్,రిసోర్స్ పర్సన్స్,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# మహబూబ్ నగర్ అభివృద్ధి లో భాగస్వామ్యులు కావాలి: ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

- **తెలంగాణ రాష్ట్రంలో మహబూబ్ నగర్ ను అన్ని రంగాల్లో ఫస్ట్ గా నిలబెట్టుతా**
- **ప్రజా బలంతో పాటు మీరు ఇచ్చే మానసిక బలం కావాలి**
- **సీనియర్ సిటిజన్స్ ఫోరం సమావేశ మందిరానికి భూమి పూజ.**



**మహబూబ్ నగర్,మే 28(ప్రజాక్షేత్రం):** మహబూబ్ నగర్ అభివృద్ధి లో భాగస్వామ్యులు కావాలి అని సీనియర్ సిటిజన్స్ ఫోరం సభ్యులకు పిలుపునిచ్చారు మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి. మహబూబ్ నగర్ పట్టణం లోని ,మెట్టుగడ్డ లో రూ.10 లక్షల రూపాయల జనరల్ ఫండ్ నిధులతో నిర్మించనున్న సీనియర్ సిటిజన్స్ ఫోరం సమావేశ మందిరం భవనానికి భూమి పూజ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి, రాష్ట్ర ముఖ్యమంత్రి నిర్దిష్టమైన ప్రణాళిక లతో విజన్ 2047 ను అమలు చేస్తున్నారని,వారి అడుగుజాడల్లో నడుస్తూ మన మహబూబ్ నగర్ ను కూడా తెలంగాణ రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలబెట్టే ప్రయత్నం చేస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు.2047 వరకు మన మహబూబ్ నగర్ ఎలా ఉండాలి ఏఏ అభివృద్ధి పనులు చేయాలి అని ఓ నిర్ధిష్టమైన ప్రణాళిక లతోటి ముందుకు సాగుతున్నామని ఆయన చెప్పారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశీస్సులతో మన మహబూబ్ నగర్ ను మున్సిపల్ కార్పొరేషన్ గా అభివృద్ధి చేసుకున్నామని, ఐఐటి కళాశాల మహబూబ్ నగర్ కు తెచ్చుకున్నామని, పాలమూరు యూనివర్సిటీ లో లా మరియు ఇంజనీరింగ్ కళాశాలలను కూడా తెచ్చుకుని మహబూబ్ నగర్ గౌరవాన్ని పెంచుకున్నామని ఆయన తెలిపారు. శాశ్వతమైన అభివృద్ధి అంటే అన్ని రకాల విశ్వవిద్యాలయాలు,రోడ్లు, వైద్యం,డ్రైనేజీ లతో పాటు అన్ని మౌలిక సదుపాయాలు కల్పించినప్పుడే సాధ్యం అని అన్నారు. దీర్ఘకాలిక లక్ష్యం తోటి మన మహబూబ్ నగర్ ను కార్పోరేషన్ గా మార్చుకొని మన గౌరవం పెంచుకున్నామని,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అర్బన్ డెవలప్మెంట్ ద్వారా ఇచ్చే నిధులను ఎక్కువ తెచ్చుకొని మన మహబూబ్ నగర్ ను అన్ని విధాలా అభివృద్ధి చేసుకోవచ్చు అని ఆయన అన్నారు. భవిష్యత్తు అవసరాల దృష్ట్యా తాగునీటి కోసం రూ.220.94 కోట్ల మన మహబూబ్ నగర్ కార్పొరేషన్ కు మంజూరు అయ్యాయి అని ఆయన తెలిపారు. మహబూబ్ నగర్,బూత్పూర్, జడ్చర్ల ఒక క్లస్టర్ గా రూ.736 కోట్లతో ప్రాజెక్టు తయారు చేశామని,భవిష్యత్తు లో అద్భుత నగరంగా ట్రై సిటీ తయారు చేస్తామని ఆయన తెలిపారు.మహబూబ్ నగర్ ను ఎడ్యుకేషనల్ హబ్ గాను, ట్రాన్స్ పోర్ట్ హబ్ గాను మరియు మెడికల్ హబ్ గా తీర్చిదిద్దడం,ఉత్తమమైన జీవన విధానంతో పాటు మన పిల్లలకు ఉపాధి అవకాశాలు మెరుగు పరచడానికి ఫౌండేషన్ వేస్తున్నామని,ఉత్తి మాటలు చెప్పడం కాదు అభివృద్ధి చేసి చూపిస్తాం అని ఆయన స్పష్టం చేశారు.ఏదైతే మహబూబ్ నగర్ ఫస్ట్ అని కలలు కంటున్నామో ఆ కలలు నిజం చేయుటకు మీరంతా సహకరించాలని ఆయన సీనియర్ సిటిజన్స్ ను కోరారు.రాబోయే రోజుల్లో మంచి ఫలాలు అందుతాయని ఆయన స్పష్టం చేశారు. ఆక్స్ ఫర్డ్ లాంటి నగరం ఒకటి ఉందని అక్కడ నెలకొల్పిన విద్యా సంస్థల ద్వారానే ప్రపంచానికి తెలిసింది అని, అలాగే ఎన్నో వేల సంవత్సరాలైనా నలందా ఖ్యాతి తరిగిపోలేదని ఆయన చెప్పారు. మహబూబ్ నగర్ బస్ స్టేషన్ ను ఇంటర్ స్టేట్ టెర్మినల్ గా చేసుకోవడానికి ముఖ్యమంత్రి కి వివరించడం జరిగిందని,వారు సానుకూలంగా స్పందించినట్లు ఆయన తెలిపారు.అలాగే మన మహబూబ్ నగర్ కు వివిధ ప్రాంతాల నుంచి వచ్చి రోగులు వైద్యం చేయించుకుంటున్నారని , మన మహబూబ్ నగర్ లో ఉన్న మెడికల్ సదుపాయాలు కూడా మెరుగు పరచడానికి కృషి చేస్తున్నాని ఆయన చెప్పారు.గతంలో మన మహబూబ్ నగర్ 140 మున్సిపాలిటీ లలో ఒకటిగా ఉండేదని,ఇప్పుడు అదే మహబూబ్ నగర్ కార్పొరేషన్ గా 16 కార్పొరేషన్ లలో ఒకటిగా అభివృద్ధి చెందిందని, మహబూబ్ నగర్ అభివృద్ధికి విజన్ 2047 మాస్టర్ ప్లాన్ తయారు చేసుకుంటున్నామని ఆయన స్పష్టం చేశారు.మీ అనుభవం వెలకట్టలేనిదని,మీ ఆలోచనల తోటి,మీ అనుభవం తోటి మహబూబ్ నగర్ అభివృద్ధి చేసుకుందాం అని, ప్రజా బలం తోపాటు మానసిక బలం ఇవ్వాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి,ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్,మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత మధుసూదన్ రెడ్డి,టి పిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్,మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్,సిజె బెనహార్,అవేజ్,గంజి ఆంజనేయులు,రమేష్ యాదవ్,సుధాకర్ రెడ్డి, తిరుమల వెంకటేష్,చర్ల శ్రీనివాసులు,జగపతి రావు, నాగభూషణం,రాజు సింహుడు,బాలకిష్టయ్య, బాలయ్య,అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.



## రైతుల భూముల జోలికొస్తే ఖబడ్దార్

- **అటవీ అధికారుల పై అట్రాసిటీ కేసు పెట్టాలి**
- **అటవీ అధికారులకు బిజెపి రాష్ట్ర నేత కొయ్యల ఏమాజి వార్నింగ్**

**బెల్లంపల్లి మే 28(ప్రజాక్షేత్రం):** పేద రైతుల భూముల పై కన్నేసి వారిపై అక్రమ కేసులు నమోదు చేసి వేధిస్తే, వారి భూముల జోలికొస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి అటవీశాఖ అధికారులను హెచ్చరించారు. వేమనపల్లి మండలంలోని చామనపల్లి గ్రామానికి చెందిన దళిత రైతులపై అటవీశాఖ అధికారులు అక్రమ కేసులు నమోదు చేసి జైలుకు పంపిన అధికారులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ రోజు ఆయన బిజెపి నాయకులతో కలిసి చామనపల్లి గ్రామంలో పర్యటించి రైతుల భూములను పరిశీలించారు. అనంతరం రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత యాభై సంవత్సరాల నుండి రైతులు చామనపల్లి శివారులోనీ సర్వే నెంబర్ 65, 67 లో సాగు చేస్తున్నారని అన్నారు. ఆ భూముల్లో విద్యుత్ మోటార్లు, స్తంభాలు, బోర్లు వేసుకొని వ్యవసాయం చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం పట్టా పాసు పుస్తకాలు ఇచ్చిందని, లోన్లు, రుణమాఫీ చేసిందని అన్నారు. 1997లోనే ఫైనల్ పట్టా ఇచ్చిందని తెలిపారు. గత సంవత్సరం నుండి అటవీశాఖ అధికారులు ఈ భూములు అటవీ శాఖ కు చెందినవని రైతులపై దాడులు చేస్తూ, అక్రమంగా కేసులు నమోదు చేసి రైతులను జైలుకు పంపించారని తెలిపారు. అటవీశాఖ అధికారుల పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. రెండు రోజుల క్రితం రైతులు జిల్లా కలెక్టర్ ను కలిసి వారి బాధలు చెప్తే వెంటనే స్పందించి జైపూర్ ఏసీపికి, నీల్వాయి ఎస్ఐకి ఫోన్ చేసి అటవీశాఖ అధికారుల పై కేసు నమోదు చేసి జైలుకు పంపాలని ఆదేశించారని తెలిపారు. కానీ ఇప్పటికీ పోలీసులు అటవీశాఖ అధికారులపై కేసు నమోదు చేయలేదని అన్నారు. పోలీసులు అటవీ శాఖ అధికారులను కాపాడే ప్రయత్నాలు చేస్తున్నట్లు అనుమానం వస్తోందన్నారు. రాష్ట మంత్రి సీతక్క ఇటీవల జిల్లాలో పర్యటించిన సందర్భంగా రైతుల జోలికి పోవద్దని అటవీశాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేసినా ఖాతరు చేయడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కేశవ రెడ్డి, రైతులు బానయ్యా, లింగయ్య, పర్వతాలు, లక్ష్మణ్, విజయ్, బాధిత రైతులు పాల్గొన్నారు.

## ఎన్ టి ఆర్ 102వ జయంతి సందర్భంగా పండ్ల పంపిణి

**రామగుండం, మే 28(ప్రజాక్షేత్రం):** రామగుండం తభిత అనాద ఆశ్రమంలో చిన్న పిల్లల సమక్షంలో విశ్వ విఖ్యాత నట సార్వభౌమ స్వర్గీయ నందమూరి తారక రామరావు 102వ జయంతి ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో కేక్ కట్ చేసి, పళ్ళు, మిఠాయి లు పంచి ఉత్సవాలు చేయడం జరిగింది. ఈవేడుకలు ఎన్ టి ఆర్ అభిమాని తాజా మాజీ కార్పొరేటర్ కన్నూరి సతీష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించినారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ అభిమాని కన్నూరి సతీష్ కుమార్ మాట్లాడుతూ సమాజమే దేవాలయం పేద ప్రజలే దేవుళ్ళు అని నినదించిన పేద ప్రజల పక్షపాతి, ఆకాశంలో సగభాగమైన మహిళలకు ఆస్తిలో కూడ సగభాగం అని చెప్పిన సామాజిక విప్లవ నాయకుడు, కళ కాసుల కోసం కాదు ప్రజల కోసం అని చాటిన ప్రజా కళారుడు మన నందమూరి తారక రాముడు..అందుకె "అన్న" అసాధ్యుడు, అమరుడు.. ఎన్టీఆర్ గారి అభిమాని గా ప్రజల పక్షాన నిరంతరం సామాజిక సేవ కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బాలకృష్ణ అభిమాన సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు జనగామ తిరుపతి మాట్లాడుతూ ఎన్టీఆర్ సామాజిక దృక్పధం, నిజాయితీ, క్రమశిక్షణ సేవానిరతి ఇప్పటి తరాలకు తెలపాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో యువరత్న పబ్లిక్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులడు జనగామ తిరుపతి సిరికొండ కోటి, ఎస్ కే బాబు మియా, రోహిత్ ఆశ్రమం నిర్వాహకులు వీరేంద్ర నాయక్ నందమూరి అభిమానులు పిల్లలు పాల్గొన్నారు.



## ఎర్రవల్లి మండల పరిధిలోని చేపల చెరువులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు వినతి పత్రం అందజేత

**ఎర్రవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అందేబోయిన వెంకటేష్ యాదవ్**

**జోగులాంబ గద్వాల జిల్లా,మే28(ప్రజాక్షేత్రం):** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో ఎర్రవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అందేబోయిన వెంకటేష్ యాదవ్,జిల్లా కలెక్టర్ బి.ఎం సంతోష్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఎర్రవల్లి మండల పరిధిలోని చేపల చెరువులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు.ఎర్రవల్లి మండల పరిధిలో సుమారు 30 నుండి 40 చెరువులకు పైగా చేపల చెరువులు ఉన్నాయని,ఈ చేపల చెరువుల్లో క్యాట్ ఫిష్ పెంచుతూ ప్రజల ఆరోగ్యాన్ని క్షీనింపజేస్తున్నాయని,రాజకీయ పార్టీల ప్రాబల్యంతో ఎలాంటి అనుమతులు లేకపోయినా యథేచ్చగా చేపల చెరువుల నిర్వహణ కొనసాగిస్తున్నారని,దీనిపై పలుమార్లు అధికారిక ఫిర్యాదు చేసిన ఎలాంటి ఫలితం లేదని,అలాగే పత్రికల్లో చాలాసార్లు క్యాట్ ఫిష్ వ్యాపారం,ప్రజల ఆరోగ్యానికి జరుగుతున్న హాని తదితర అంశాలతో ఫోటోలతో క్లుప్తంగా ప్రచురించారని దీనిపై ప్రభుత్వపరంగా పర్యవేక్షణ శూన్యమని,ఒకవేళ వచ్చిన వారికి అందిన కాడికి మామూళ్లతో సరిపెట్టుకుంటున్నారని,చేపల చెరువుల నిర్వహణకు ముఖ్యమైన ఆహారంగా జంతు కళేబరాళ్ళు,కుళ్ళిన కోడిగుడ్లు,చికెన్ వేస్ట్ ఉపయోగిస్తున్నారని, ప్రత్యేకంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి పెట్టుబడిదారులు, వ్యాపారులే నిర్వహిస్తున్నారని,జిల్లాలో ఎక్కడలేని విధంగా ఎర్రవల్లి మండల పరిధిలో అత్యధికంగా చేపల చెరువుల నిర్వహణ కొనసాగుతుందని, తిమ్మాపురం,షేక్ పల్లి,సాసనులు,గార్లపాడు,జింకల పల్లి,కొన్నిచోట్ల ప్రభుత్వ భూముల్లో చేపల చెరువులను నిర్వహిస్తున్నారని,ఈ వ్యాపారంలో తక్కువ పెట్టుబడి పై,అధిక దిగుబడి రావడంతో దీనిపై వ్యాపారులు మొగ్గు చూపుతున్నారని, అక్రమంగా చేపల చెరువుల నిర్వహిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ కు,ఎర్రవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అందేబోయిన వెంకటేష్ యాదవ్ విన్నవించుకున్నారు.



## ఉపాధి హామీ చట్టాన్ని రక్షించుకుంటాం

- **ఈనెల 30న రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నాను విజయవంతం చేయండి**
- **సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాడిగళ్ల భాస్కర్**

**శంకర్ పల్లి మే 28(ప్రజాక్షేత్రం):** వ్యవసాయ కార్మిక సంఘం శంకర్ పల్లి మండల కమిటీ అధ్యక్షుడు బోడ మల్లేష్ ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీల సమస్యలు తెలుసుకోవడం కోసం శంకర్ పల్లి మండల పరిధిలోని దోబీపెట్ గ్రామానికి వెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీపీఎం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాడిగళ్ల భాస్కర్ హాజరై మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీల వేతన బకాయిలు విడుదల చేయాలని, పట్టణ పేదలకు ఉపాధి హామీ పని అమలు చేయాలని, రోజు కూలి 600 రూపాయలు ఇవ్వాలని, 200 రోజులు పని దినాలు కల్పించాలని,ఉపాధి హామీ చట్ట రక్షణ కోసం మే 30న రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు వేల మందితో ధర్నా చేపడుతున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న బిల్లులు విడుదల చేయాలని, కొత్త జాబ్ కార్డులు ఇవ్వాలని, భార్యాభర్తలకు గడ్డపార, తట్ట, పారా, కొడవలి, గొడ్డలి తదితర పనిముట్లు ఇవ్వాలని ఫీల్డ్ అసిస్టెంట్ల పెండింగ్ వేతనాలు ఇవ్వాలని తదితర సమస్యలపై రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆఫీస్ ముందు పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం జరుగుతుందని ఈ కార్యక్రమానికి శంకర్ పల్లి మండల పరిధిలోని ఉపాధి హామీ కూలీలు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పేదల పొట్ట కొట్టే కేంద్ర ప్రభుత్వం నిర్ణయాలపై తెలంగాణ రాష్ట్రంలోని బిజెపి ఎంపీలు కేంద్ర మంత్రులు మాట్లాడడం లేదని అన్నారు. కేంద్రం మెడలు వంచి ఉపాధి హామీ చట్టాన్ని రక్షించుకుంటామని తెలిపారు ఈ కార్యక్రమంలో సీపీఎం చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు నర్సింలు, రవి, రాములు, బాల్ రెడ్డి, వెంకటేశం, ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.




ప్రజాక్షేత్రం
తెలుగు దినపత్రిక
29.05.2025
గురువారం | హైదరాబాద్



## దుప్పల్లి లో పేకాట రాయుళ్ల అరెస్ట్

**వలిగొండ,మే 28(ప్రజాక్షేత్రం):**యాదాద్రి భువనగిరి జిల్లా,వలిగొండ మండల పరిధిలోని దుప్పల్లి గ్రామంలో పేకాట ఆడుతున్నారన్న పక్క సమాచారంతో వలిగొండ పోలీసులు దాడులు నిర్వహించి పట్టుకున్నారు. వీరిలో వేల్పుల నరసయ్య, బెజ్జంకి బిక్షం,బొమ్మగాని మారయ్య,గునుగంటి స్వామి, నిమ్మని వెంకటయ్య,కీసరి రామచందర్ ఉన్నారు.వీరి నుండి రూ.7800 నగదు,ఆరు సెల్ఫోన్లు,రెండు జతల ప్లేయింగ్ కార్డ్స్ స్వాధీనం చేసుకున్నారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని వలిగొండ ఎస్సై యుగేందర్ తెలిపారు.



## ఉత్తరాంధ్ర జర్నలిస్ట్స్ ఫ్రంట్ (యూజేఎఫ్) హ్యాండ్ బుక్ ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్

**విశాఖపట్నం,మే 28(ప్రజాక్షేత్రం):**ఉత్తరాంధ్ర జర్నలిస్ట్స్ ఫ్రంట్ (యూజేఎఫ్) హ్యాండ్ బుక్ ను విశాఖపట్నం జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ బుధవారం తన ఛాంబర్ లో ఆవిష్కరించారు. యూజేఎఫ్ విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు,ఏపియూడబ్ల్యూజే విశాఖ జిల్లా అధ్యక్షులు కే.రాము యూజేఎఫ్ అధ్యక్షులు డాక్టర్ ఎం.ఆర్.ఎన వర్మ ఆధ్వర్యంలో ప్రతి ఏటా రూపొందుతున్న విషయాన్ని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో యూజేఎఫ్ ప్రతినిధులు హరనాథ్, నారాయణ రావు,రవి, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఉద్యోగి నరేష్ ను పరామర్శించిన వినయ్ రెడ్డి



**నిజామాబాద్,మే28(ప్రజాక్షేత్రం):**ఆర్మూర్ మున్సిపల్ ఉద్యోగి మామిడిపల్లి నివాసి ఇటీవలి అనారోగ్యంతో సికింద్రాబాద్ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నరేష్ ను కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ వినయ్ కుమార్ రెడ్డి పరామర్శించారు.నరేష్ కుటుంబ సభ్యుల కోరిక మేరకు పెండింగ్ లోఉన్న సిఎస్ఐ బకాయిలు చెల్లిస్తే ఈఎస్ఐ ద్వారా మెరుగైన చికిత్స అలాగే ఉచిత చికిత్స లభిస్తుందని తెలిపారు.వినయ్ రెడ్డి వెంటనే మున్సిపల్ కమిషనర్ కి తెలియజేయడంతో పెండింగ్ లో ఉన్న 36 లక్షల రూపాయల బకాయిలను ఈఎస్ఐ వారికి చెల్లింపు చేయడం జరిగింది. సనాద్ నగర్ ఈఎస్ఐ ఆసుపత్రిలో దీనికి సంబంధించిన మెరుగైన చికిత్స లేనిచో యశోద ఆసుపత్రిలో ఉన్న ఉంచి ఈఎస్ఐ ద్వారా ఆసుపత్రి బిల్లులను చెల్లించే విధంగా ప్రయత్నం చేయడం జరుగుతుందని తెలిపారు.

## గుడ్ మార్నింగ్ మణికొండ అంటూ ప్రజా అభిప్రాయాల సేకరణ



**రాజేంద్రనగర్,మే 28 (ప్రజాక్షేత్రం):** ప్రజా సమస్యల పరిష్కారానికి దిశగా ప్రజా అభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని గండిపేట్ మండలం పుప్పాల గూడ లో భారత రాష్ట్ర సమితి పార్టీ మణికొండ మున్సిపల్ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ బుధవారం పార్టీ నాయకులతో కలిసి చేపట్టారు.ఈ సందర్భంగా పుప్పాల గూడలో స్థానిక ప్రజలతో కలసి వివరాలను అడిగి తెలుసుకున్నారు.ప్రతి రోజు గుడ్ మార్నింగ్ మణికొండ అంటూ ప్రజల సమస్యలను సేకరించి అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు.అంబేద్కర్ భవనం నిర్మాణం మొదలు పెట్టాలని అలాగే పుప్పాల గూడా స్మశాన వాటిక దారి ఏర్పాటు చేయాలని,రహదారులన్నీ గుంతలు గుంతలుగా ఏర్పడడంతో వాహనదారులు చాలా ఇబ్బందులను ఎదురవుతున్నాయి.కనీసం రోడ్డు మరమ్మత్తుల లైన చేపట్టాలని అధికారులకు కోరినట్లు ప్రజలు తెలిపారు. కాలనీలలో చెత్తాచెదారాన్ని వెంట వెంటనే తొలగించాలి, డ్రైనేజ్,దోమల తీవ్రతను అరికట్టాలి.తాగునీటి సౌకర్యం సకాలంలో అందించాలని స్థానికులు ఆయనకు వివరించారు.పెంచిన ఆస్తి పనులను తగ్గించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపేంద్ర నాథ్ రెడ్డి,విఠల్, సంఘం శ్రీకాంత్ యాలాల కిరణ్ రాజేంద్రప్రసాద్, సుమ నళిని,షేక్ ఆరిఫ్,ఆరిఫ్ మహమ్మద్,రమణమూర్తి బాలాజీ,పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి

# వినతి పత్రం అందచేసిన బడేసాబ్

**నారాయణపురం,మే 28(ప్రజాక్షేత్రం):**

తెలంగాణ రాష్ట్ర తుర్క కాశ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తుర్క కాశ కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎస్కే బడేసాబ్ తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ/రెవెన్యూ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి నీ హైదారాబాద్ లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందచేసి వినతి పత్రం అందజేశారు.అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తో బడేసాబ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడటానికి తుర్క కాశ కార్మికులు కీలక పాత్ర పోషించించారనీ ప్రజా పాలనలోనైన మా కార్మికుల సమస్యల్ని ప్రభుత్వం గుర్తించి తగిన న్యాయం చేయాలని ఆయన కోరారు.అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో అతి పేదరికంలో మగ్గుతున్న కార్మికులు ఎవరైనా ఉన్నారు అంటే అది తుర్క కాశ కార్మికులే అని అన్నారు.మండే ఎండలో బ్రతకలేక బండలు కొట్టుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు అని తెలంగాణ రాష్ట్రంలో పేదలకు ఇందిరమ్మ ఇండ్ల స్థలాలు కేటాయించబోతున్న తరుణంలో గూడు లేని అతి పేదరికంలో మగ్గుతు దౌర్భాగ్య స్థితిలో ఉన్న తుర్క కాశ కార్మికులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి అని తుర్క కాశ కార్మికులకు ఇండ్లు కట్టించి కార్మికుల జీవితాలలో వెలుగులు నింపాలని కోరడం జరిగిందన్నారు.రాబోయే రోజుల్లో శాసన సభ సమావేశాలలో తుర్క కాశ కార్మికుల సమస్యలను ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి మా కార్మికుల పక్షాన నిలబడి మీ గొంతు బలంగా వినిపించాలి అని పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి విజ్ఞప్తి చేశారు.అనంతరం పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పందిస్తూ తెలంగాణ రాష్ట్రంలో తుర్క కాశ కార్మికులు ఎదుర్కుంటున్న సమస్యలు,ప్రతి పేద కార్మిక కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు కట్టించి కార్మికుల జీవితాలలో సంతోషాలు నింపాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానని, బడేసాబ్ కి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు షేక్ కైసర్ తదితరులు పాల్గొన్నారు.






## మారేపల్లి గ్రామంలో జై బాపు, జై భీమ్,జై సంవిధాన్, ప్రచారం..

**కొండాపూర్,మే 28,(ప్రజాక్షేత్రం):**

భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పై కేంద్ర హోం మంత్రి అమిత్ షా అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు గాను ఆయనపై ఒత్తిడి తీసుకొచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి పిలుపు మేరకు జై బాపు,జై భీమ్,జై సంవిధాన్,ప్రచారం బుధవారం మారేపల్లి గ్రామంలో బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ర్యాలీ తీశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు తాజా మాజీ సర్పంచ్ వెంకటేశం గౌడ్ మాట్లాడుతూ ఈ ప్రచారం జనవరి 26 న అంబేద్కర్ జన్మస్థలమైన మధ్యప్రదేశ్లోని మోవ్లో భారీ ర్యాలీతో ముగుస్తుందని తెలిపారు. అంబేద్కర్పై చేసిన అవమానకరమైన వ్యాఖ్యలకు గాను హోం మంత్రి అమిత్ షాను బర్తరఫ్ చేయాలనే డిమాండ్ను పునరుద్ఘాటిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## మోడీ చిత్రపటానికి బిజెపి ఆధ్వర్యంలో పాలాభిషేకం

**వలిగొండ,మే 28(ప్రజాక్షేత్రం):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల భారతీయ జనతా పార్టీ వలిగొండ మండల శాఖ అధ్యక్షులు బోలో సుదర్శన్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం రైతు పండించే పంటల పైన మద్దతు ధర ప్రకటించినందుకు,వలిగొండ మండల కేంద్రంలో పాలాభిషేకం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు ఏలే చంద్రశేఖర్,బందారపు లింగస్వామి,జిల్లా నాయకులు కొప్పుల యాదిరెడ్డి,మండల కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు కట్ట దానయ్య,బిజెపి నాయకులు రామ నర్సు, రైతులు తదితరులు పాల్గొన్నారు.







## నేటి బాలలే రేపటి క్రీడాకారులు

**బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎండి అఫ్రోజ్.**

**వలిగొండ,మే 28(ప్రజాక్షేత్రం):**యాదాద్రి భువనగిరి జిల్లా,వలిగొండ పట్టణంలో శ్రీ వెంకటేశ్వర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, నిర్వహిస్తున్న వేసవికాల శిక్షణ శిబిరాన్ని బుధవారం రోజున విఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎండి అఫ్రోజ్ సందర్శించి,క్రీడాకారులకు బిస్కెట్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేటి బాలలే రేపటి క్రీడాకారులని అన్నారు. చదువుతోపాటు క్రీడల ఆడడం వల్ల మానసికంగా దృఢంగా తయారవుతారని అన్నారు, రాబోయే రోజుల్లో మంచి క్రీడాకారులుగా కావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిలు పోలేపాక బిక్షపతి,నాగవల్లి గట్టు నాగరాజు,వ్యాయామ ఉపాధ్యాయులు గంధ మల్ల స్వామి రాజ్,సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల భూ భారతి లో దరఖాస్తు చేసుకున్న భూ సమస్యలు త్వరగా పరిష్కరించాలి

**అడిషనల్ కలెక్టర్ మాధురి.**

**కొండాపూర్,మే 28 (ప్రజాక్షేత్రం):**పైలెట్ ప్రాజెక్టుగా ఎంపికైన కొండాపూర్ మండల భూ భారతిలో వచ్చిన దరఖాస్తులను రెవెన్యూ అధికారులు సమస్యలు పరిష్కరించడంలో వేగం పెంచాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ మాధురి అన్నారు. బుధవారం కొండాపూర్ రెవెన్యూ కార్యాలయంలో అడిషనల్ కలెక్టర్ మాధురి, ఆర్డీవో రవీందర్ రెడ్డి కలిసి భూ భారతి లో రైతులు దరఖాస్తు చేసుకున్న సమస్యలను పరిష్కరిస్తున్న తీరును పరిశీలించారు.ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ కొండాపూర్ మండలంలో భూ సమస్యలు లేకుండా పరిష్కారం చేయాలని అన్నారు.భూ భారతి లో దరఖాస్తు చేసుకున్న రైతుల సమస్యలను పరిష్కరించడంలో రెవెన్యూ అధికారులు వేగం పెంచాలని అన్నారు.అలాగే భూ సమస్యల పరిష్కారం కొరకు రెవెన్యూ అధికారులకు తగు సలహాలు సూచనలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో రవీందర్ రెడ్డి,తహ సిల్దార్ అశోక్,డిప్యూటీ తాసిల్దారులు ప్రదీప్,మల్లేశం ఆర్ ఐ లు రాజు,రామ చందర్ రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## రాయితీపై రైతులకు జనుము,జీలుగ విత్తనాల పంపిణీ చేసిన ఆత్మ కమిటీ చైర్మన్ వై.ప్రభు.

**కొండాపూర్,మే 28 (ప్రజాక్షేత్రం):**కొండాపూర్ సొసైటీ కేంద్రం లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఆత్మ చైర్మన్ ప్రభు చేతుల మీదుగా బుధవారం జనుము, జీలుగ పచ్చి రొట్ట విత్తనాలను రాయితీ పై రైతులకు అందచేసారు.కొండాపూర్ పాక్స్ నందు 150 క్వింటాళ్లు జీలుగ 160 క్వింటాళ్లు జనుము విత్తనాలను రైతులకు అందచేయడం జరిగింది.కార్యక్రమం లో ఆత్మ డైరెక్టర్ రమేష్ మండల వ్యవసాయ అధికారి గణేష్,సీఈఓ,మొహమ్మద్ సి రాజ్ వ్యవసాయ విస్తరణ అధికారులు కె ప్రేమ్ రాజ్,రవి మరియు కొండాపూర్ వివిధ గ్రామాల రైతులకు అందజేశారు.దర వివరాలు జనుములు 40కిలోల బస్తా పూర్తి ధర 5020/ రూపాయలు 50% రాయితీ తో 2510/రూపాయలు. జీలుగ విత్తనం 30కి బస్తా పూర్తి ధర 4275/ రూపాయలు 50%రాయితీ తో రూ 213750 రూపాయలు.



## పలు శుభకార్యాలలో పాల్గొన్న ఎమ్మెల్యే చింతా ప్రభాకర్.

**కొండాపూర్,మే 28 (ప్రజాక్షేత్రం):**వివాహా వేడుకల్లో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.అనంతరం మాన్సన్ పల్లి మాజీ సర్పంచ్ అనిత నర్సింలు కూతురు నూతన వాస్రాలంకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. మల్లేపల్లిలో ఇటీవల వివాహం అయిన నూతన వధూవరులు దత్త సాయి,స్రవంతి లను ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఆశీర్వదించారు.మారేపల్లి బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు అంజిరెడ్డి కూతురి నూతన వాస్రాలంకరణ సందర్భంగా అయన గృహంలో ఆశీర్వదించారు.కార్యక్రమంలో కొండాపూర్ మండల పార్టీ అధ్యక్షులు,శ్రీధర్ రెడ్డి,రామచంద్రయ్య,రుక్మిద్దీన్, గోవర్ధన్ రెడ్డి,శ్యామ్ రావు, గోపాల్ రెడ్డి,సత్యానందం,ఆర్ వెంకటేశ్వర్లు,గౌరీ రెడ్డి శ్రీధర్ రెడ్డి,అర్జున్ నాయక్ , ప్రేమానందం,ప్రకాష్, నర్సింలు,విఠల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## స్వర్గీయ ఎన్టీఆర్ 102వ జయంతి సందర్భంగా జంగారెడ్డిగూడెంలో భారీ ద్విచక్ర వాహనర్యాలీ .

**ఏలూరు జిల్లా,మే 28 (ప్రత్యక్షేత్రం ):**జంగారెడ్డిగూడెంపట్టణ అధ్యక్షుడు రావూరి కృష్ణ ఆధ్వర్యంలో జంగారెడ్డిగూడెంలో ఘనంగా స్వర్గీయ ఎన్టీఆర్ 102వ జయంతి వేడుకలు నిర్వహించారు. రామచంద్రపురం నుండి పట్టణ ఎన్టీఆర్ విగ్రహం వరకు భారీ ద్విచక్ర వాహన ర్యాలీ.పలు విగ్రహాలకి పూలమాలలు వేసి నివాళులర్పించిన తెదేపా నేతలు.ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



## తెలుగు ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసిన మహోన్నత వ్యక్తి అన్న నందమూరి తారక రామారావు

- **ఎన్టీఆర్ కు భారతరత్న ఇవ్వాలి.**
- **నందమూరి యువసేన నాయకులు దేప శ్యాంసుందర్ ముదిరాజ్**

**చౌటుప్పల్,మే 28(ప్రజాక్షేత్రం ):**దండు మల్కాపురం గ్రామంలో శ్యాంసుందర్ నివాసంలో ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. శ్యాంసుందర్ మాట్లాడుతూ తెలుగురాజకీయాల్లో ప్రభంజనం సృష్టించిన మహోన్నత వ్యక్తి దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామరావు అని అన్నారు.తెలుగు ప్రజల గుర్తింపు విశ్వవ్యాప్తం చేసిన ఎన్టీఆర్ కు కేంద్ర ప్రభుత్వం భారత రత్న ఇవ్వాలని డిమాండ్ చేశారు.తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన ఎన్టీఆర్ ప్రజా సంక్షేమం,రాజకీయ,సినిమా సాంస్కృతిక రంగాల్లో వారు చేసిన కృషి,కోట్లాది హృదయాల్లో ఎప్పటికీ నిలిచిపోతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో పబ్బు శ్రీనివాస్ గౌడ్,సిలువేరు భిక్షపతి,రాచర్ల భద్రయ్య,అప్పిసు లింగస్వామి,చందుపట్ల సాయి నేత తదితరులు పాల్గొన్నారు.




## తెలుగు వారి హృదయాల్లో ఆరాధ్య దైవంగా ఎన్టీఆర్

- **తెలుగు వారి హృదయాల్లో ఆరాధ్య దైవంగా ఎన్టీఆర్**
- **పాత గాజువాక తెదేపా కార్యాలయంలో ఎన్టీఆర్ జయంతి**

**గాజువాక,మే 28(ప్రజాక్షేత్రం ):**మాజీ ముఖ్యమంత్రి,తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు,దివంగత ఎన్టీఆర్ జయంతి సందర్భంగా పాత గాజువాక తెదేపా కార్యాలయంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి పుచ్చా విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ కు ఘన నివాళులు అర్పించారు.కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం విజయ్ కుమార్ మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచ దేశాలకు చాటిచెప్పిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు.ఆ మహానుభావుడు స్థాపించిన టీడీపీ నేడు ప్రజల హృదయాల్లో నిలిచిందని అన్నారు.పేదవాడికి కూడు,గూడు,గుడ్డ అనే నినాదాన్ని తీసుకొచ్చిన ఎన్టీఆర్ ఆశయ స్ఫూర్తితో పార్టీ బలమైన శక్తిగా ఎదిగిందని ఎందరినో మహోన్నతులుగా తీర్చిదిద్దిందని తెలిపారు. చంద్రబాబు దార్శనికత,లోకేష్ సమయ స్ఫూర్తి రాష్ట్రాభివృద్ధికి ఎంతగానో దోహదపడుతున్నాయని చెప్పారు.కడప గడ్డ తెలుగుదేశం అడ్డ అనేలా మహానాడు వేదిక నిరూపంచిందని అన్నారు.కార్యక్రమంలో ఐటీడీపీ నాయకురాలు కొత్తపల్లి ఉషారాణి,72 వ వార్డు సీనియర్ నాయకుడు సోంపల్లి మాధవరావు,యజ్ఞప్రియ,కొయిలాడ శంకరరావు,వంశీ తదితరులు పాల్గొన్నారు.



## నెన్నెల మండలంలో పర్యటించిన కలెక్టర్ దీపక్ కుమార్

**బెల్లంపల్లి,మే 28(ప్రజాక్షేత్రం ):**నెన్నెల మండలంలో కురుస్తున్న భారీ వర్షాలకి రైతుల వడ్లు తడిసి నష్టపోయారని తెలిసి బుధవారం మండలంలోని జోగాపూర్,అవడం గ్రామాల్లో జిల్లా కలెక్టర్ పర్యటించి,వడ్ల కొనుగోలు కేంద్రాలను పరిశీలించి తక్షణమే లారీ లు ఏర్పాటు చేసి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని సంబంధిత అధికారులకి సూచించారు. అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులతో మాట్లాడారు.అనంతరం కర్జి జంగల్ పెట్ గ్రామం కొత్తగూడెం ఫారెస్ట్ పరిధిలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల కి సంబంధించిన సమస్యలు ,దమ్మిరెడ్డి ఫారెస్ట్ పరిధిలోనీ రోడ్డు సమస్య పరిశీలించారు.గ్రామంలో నిర్మించే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించి నిర్మాణ పనులు వేగవంతం అయ్యేలా చూడాలని సంబంధిత అధికారులకి సూచించారు.అనంతరం అకాల వర్షాలతో ఉప్పొంగిన ఎర్రవాగు పరిశీలించి బైపాస్ రోడ్డు ఏర్పాటు చేసి ప్రజలకి ఇబ్బంది కలగకుండా చూస్తూ బ్రిడ్జి నిర్మాణ పనులు వేగవంతం చేసి యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని అధికారులకి సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ, ఎమ్మార్వో,ఆర్ ఐ,ఎంపీడీవో , ఏపీఎం,పంచాయతీ కార్యదర్శి,నెన్నెల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గట్టు మల్లేష్,బొమ్మెన హరీష్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు గురునాధం మల్లా గౌడ్, సింగం తిరుపతి,జనగాం తిరుపతి, టాగూర్ గజేందర్ సింగ్,రైతులు,యువకులు తదితరులు పాల్గొన్నారు.







## ట్రంప్ విధానాలతో భారత విద్యార్థులకు తీవ్ర నష్టం

- **అమెరికా అడుగులకు మడుగులొత్తడం మోడీ ప్రభుత్వ దిగజారుడుతనానికి నిదర్శనం**
- **వామపక్ష సామాజిక ఐక్యతే మతోన్మాద దోపిడి విధానాలకు పరిష్కారం**
- **ఎంసిపిఐ యు జాతీయ ప్రధాన కార్యదర్శి మద్ది కాయల అశోక్ ఓంకార్**

**నర్సంపేట,మే28(ప్రజాక్షేత్రం ):** అమెరికా ట్రంప్ విధానాలతో వర్తమాన దేశాలకు,విదేశీ ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే విద్యార్థులకు తీవ్ర నష్టం వాటిల్లుతున్నదని అయినా ప్రధాని మోడీ అమెరికా అడుగులకు మడుగులొత్తే పద్ధతుల్లో ట్రంపు విధానాలను సమర్థించడం దిగజారుడుతనానికి నిదర్శనం అని ఎంసిపిఐ యు జాతీయ ప్రధాన కార్యదర్శి మద్ది కాయల అశోక్ ఓంకార్ అన్నారు. బుధవారం రోజు భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ ఐక్య ఎంసిపిఐ యు పోలిట్ బ్యూరో సమావేశాలు గత రెండు రోజులుగా వరంగల్లో జరుగుతున్న సందర్భంగా అండర్ బ్రిడ్జి ప్రాంతంలోని ఓంకార్భవన్లో ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మద్ది కాయల అశోక్ ఓంకార్ మాట్లాడుతూ ప్రపంచంలో అనేక దేశాల్లో ఆర్థిక మాంద్యం పెరుగుతున్నదని అమెరికా సైతం అదే దిశలో కొనసాగుతున్నదని అది కప్పిపుచ్చుకోవడానికి ఇతర దేశాల్లో వచ్చిన తగాదాలను తన అనుకూలంగా మార్చుకునేందుకు యుద్ధోన్మాదాన్ని ప్రేరేపించేందుకు ప్రయత్నిస్తున్నదని అలాగే కొన్ని దేశాలపై కక్ష కట్టి విపరీతమైన పన్నులను విధిస్తూ అమెరికాలో చదువుకునే విదేశీ విద్యార్థులపై అనేక ఆంక్షలు పెడుతూ భయభ్రాంతుల గురి చేస్తున్నదని ఈ క్రమంలో ట్రంప్ విధానాలను వ్యతిరేకించాల్సిన భారత ప్రభుత్వం అందుకు విరుద్ధంగా ట్రంపు విధానాలకు మోకరిల్లి దేశానికి తీరని నష్టాన్ని చేకూరుస్తుందని అట్లాగే ప్రభుత్వ రక్షణ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు పాకిస్తాన్ పై దాడి చేసి ఏమి సాధించకుండా సాధించినట్లు ప్రచార ఆర్భాటాన్ని కొనసాగిస్తూ మతోన్మాద చర్యలకు పూనుకోవడం సిగ్గుచేటని దేశంలో ఆకలి దారిద్యం నేరాలు విపరీతంగా పెరిగిపోతున్న పట్టించుకోకుండా మావోయిస్టులపై ఆపరేషన్ కగారు పేరుతో అత్యంత క్రూరంగా చంపుతున్నారని ఇలాంటి పరిస్థితుల్లో కమ్యూనిస్టు వామపక్ష సామాజిక శక్తులు ఐక్యంగా ప్రజా వ్యతిరేక బిజెపి మోడీ ప్రభుత్వ విధానాలపై ఉద్యమాలను ఉధృతం చేయాలని ఆ దిశలో ఎంసిపిఐ యు కమ్యూనిస్టుల ఐక్యత కోసం ప్రయత్నిస్తున్నదని ఇప్పటికే కొన్ని కమ్యూనిస్టు పార్టీలతో ఏకీకరణ చర్చలు జరిగాయని వాటి ఫలితాలు భవిష్యత్తు ఉద్యమాలకు నాంది పలుకుతాయని తెలిపారు. పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు కామ్రేడ్ కిరణ్ జిత్ సింగ్ శేఖాన్ మాట్లాడుతూ ఢిల్లీ సరిహద్దుల్లో చారిత్రాత్మక రైతాంగ ఉద్యమం మోడీ ప్రభుత్వ వెన్నులో వణుకు పుట్టించిందని అలాంటి ఉద్యమాలను నిర్మించేందుకు రైతు సంఘాలు కృషి చేస్తున్నాయని రాజకీయాలకి అతీతంగా రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ పంటల మద్దతు ధర చట్టంకై ఉచిత ఉపకరణాలకై నిత్యావసర వస్తువుల ధరలు తగ్గింపుకై రాజీలేని పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి, పోలిట్ బ్యూరో సభ్యులు కామ్రేడ్ మహేంద్ర నేహా, అనుభవ్ దాస్ శాస్త్రి,కాటం నాగభూషణం ,వల్లెపు ఉపేందర్ రెడ్డి,జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గోనె కుమార స్వామి ఎన్ రెడ్డి హంసారెడ్డి మంద రవి రాష్ట్ర కమిటీ సభ్యులు గడ్డం నాగార్జున నర్ర ప్రతాప్ నగర కార్యదర్శి సుంచు జగదీశ్వర్ నాయకులు అప్పరపురి నరసయ్య మాలి ప్రభాకర్ మల్లికార్జున్ నాగేష్ తదితరులు పాల్గొన్నారు.



## తెలుగు జాతి ఆత్మగౌరవ ప్రతీక ఎన్టీఆర్

**శ్రీనివాస్ రెడ్డి,టిడిపి మండల అధ్యక్షుడు**

**పెద్దమందడి,మే 28(ప్రజాక్షేత్రం ):**తెలుగు జాతి ఆత్మ గౌరవ ప్రతీకగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు నిలిచారని పెద్దమందడి మండల టిడిపి అధ్యక్షుడు వెల్టూర్ పెద్ద శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.బుధవారం ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ప్రపంచంలో తెలుగు జాతికి గుర్తింపు తెచ్చిన నాయకుడు ఎన్టీఆర్ అని గుర్తు చేశారు.ఎన్టీఆర్ తన నటనతో,రాజకీయ నాయకుడిగా ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా పనిచేసి అన్ని రంగాల్లో తనదైన ముద్ర వేశారని ఎన్టీఆర్ సేవలను కొనియాడారు.బడుగు బలహీన వర్గాల ప్రజలకు రాజ్యాధికారం కృషి చేసిన మహనీయుడని అని అన్నారు.తెలుగుదేశం పార్టీని స్థాపించి 6 నెలలకే పార్టీని అధికారంలోకి తీసుకొచ్చిన ఘనత ఎన్టీఆర్ కి దక్కిందని తెలిపారు.తెలుగు వారి గుండెల్లో ఎన్టీఆర్ స్థానం పదిలమని,తెలుగువారి స్థాయిని పెంచారని అన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి,ముష్టి శ్రీనివాసులు,అశోక్ (చిట్టి),శ్రీనివాసులు,కావలి వెంకటయ్య,ఆంజనేయులు, మెరుగు శీను,రంజిత్ గౌడ్,సతీష్ గౌడ్,శ్రీను,షేరి యాదయ్య,కృష్ణయ్య,నాగన్న, వెంకట్ రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఘన నివాళి అర్పించిన జిల్లా ఎస్పీ తుషార్ డూ డీ.

**బాపట్లజిల్లా,మే28(ప్రజాక్షేత్రం ):**క్రమశిక్షణ,కృషికి ఎన్టీఆర్ జీవితం దర్పణమని జిల్లా ఎస్పీ తుషార్ దూడి ఐపీఎస్ అన్నారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, తెలుగు సినిమా మహానటుడు ,ప్రజల మనసు గెలుచుకున్న పద్మశ్రీ, కళాప్రపూర్ణ నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా బుధవారం జిల్లా ఎస్పీ స్థానిక పోలీసు ప్రధాన కార్యాలయంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ తెలుగు ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తిత్వం నందమూరి తారక రామారావు ఒక గొప్ప నటుడిగానే కాక, రాజకీయాల్లో ప్రవేశించి సామాన్య ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేసిన ప్రజానాయకుడన్నారు.ఎన్నో విప్లవాత్మక సంస్కరణలు ప్రవేశ పెట్టి,ప్రజల జీవితాల్లో వెలుగులు నింపారన్నారు. ఆయన క్రమశిక్షణ,కృషి, సమాజం పట్ల ఉన్న బాధ్యత మనందరికీ ఆదర్శంగా నిలవాలన్నారు.ఒక వ్యక్తి తన కృషితో సమాజంపై ఎంత ప్రభావం చూపగలడో ఆయన జీవితం తేటతెల్లంగా చూపిం



దన్నారు.అలాంటి గొప్ప వ్యక్తుల స్ఫూర్తితో పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తున్న అధికారులు,సిబ్బంది సమాజం పట్ల అంకితభావంతో,క్రమశిక్షణతో తమ బాధ్యతలు నిర్వర్తించాలన్నారు.నేటి యువత ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని,కృషి, పట్టుదలతో తమ లక్ష్యాలను చేరుకోవాలని ఎస్పీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ ఆర్ఐ మౌలుద్దీన్,సిఐ కె .శ్రీనివాసరావు ఇతర పోలీస్ అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విద్య ద్వారానే అంతరాలు లేని సమాజం:నర్సి రెడ్డి

**జోగులాంబ గద్వాల జిల్లా,మే 28(ప్రజాక్షేత్రం ):**ప్రభుత్వ విద్య ద్వారానే సమాజంలో ఆర్థిక,సామాజిక అంతరాలు తగ్గుతాయని మాజీ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి అన్నారు.ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించాలని, అంతరాలు లేని విద్య అందించాలని రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ పౌర స్పందన వేదిక చేపట్టిన ప్రచార జాత బుధవారం జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ కు చేరుకున్నది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో సామాజిక,ఆర్థిక అంతరాలు తగ్గడానికి విద్య ప్రధాన ఆయుధమని అందులోను విద్య ప్రభుత్వ ఆధీనంలో ఉండడం మరి అవసరమని అన్నారు. సమాజంలోని అంతరాలను తొలగించే ఉద్దేశం లేకే పాలకులు ఉద్దేశపూర్వకంగా విద్యపై దాడి చేస్తున్నారని అందులో భాగంగా విద్యా ప్రవేటీకరణ విధానాలకు పాల్పడుతున్నారని విమర్శించారు.విద్య ప్రభుత్వ ఆధీనంలో ఉంటే సమాన అవకాశాలు దొరుకుతాయని మేధావులందరూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులే అని అన్నారు.ప్రభుత్వ పాఠశాలలను ప్రజలే పరిరక్షించుకోవాలని అందుకోసం ప్రజలు ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ప్రభుత్వ విద్య ద్వారా మాత్రమే శాస్త్రీయత పెరుగుతుందని అన్నారు.విద్యా ప్రైవేటీకరణ ద్వారా వ్యాపార దృక్పథం మూఢనమ్మకాలు పెరుగుతాయని అన్నారు. విద్యను ప్రైవేటుపరం చేస్తే పేదల చదువుకోలేరని దేశంలో చాతుర్వర్ణ వ్యవస్థ అమలుకు విద్యా ప్రైవేటీకరణ అనే ఆయుదాన్ని పాలకులు వాడుతున్నారని అన్నారు. అందుకే ఉద్దేశపూర్వకంగా విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉన్నారని ప్రభుత్వ పాఠశాలలను మూసి వేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం ప్రజలు ఐక్యంగా పోరాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రమేష్,గోపాల్,యూటీఫ్ నాయకులు రమణ, చంద్రకాంత్,బీసన్న, రాజశేఖర్,ఆంజనేయులు, సుదర్శన్,రవికుమార్, బీచుపల్లి,సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఏ.వెంకటస్వామి,వివి నరసింహ,జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ,అఖిలపక్ష నాయకులు నాగర్ దొడ్డి వెంకట రాములు,ఆవాజ్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు అతికుర్ రెహ్మాన్,ఎంవిఎఫ్ హన్మి రెడ్డి,ఐద్వా జిల్లా కార్యదర్శి నర్మద,తెలంగాణ తల్లిదండ్రుల సంఘం జిల్లా అధ్యక్షుడు కృష్ణ రఘు నాథ్ రెడ్డి,రిటైర్ ఉపాధ్యాయులు స్వామి రెడ్డి స్వామి తదితరులు పాల్గొన్నారు.






## బాపట్ల సినిమా థియేటర్లో ఆకస్మికంగా తనిఖీ చేసిన డివిజన్ ఇంచార్జ్ ఆర్టీవో లవన్న

**బాపట్ల జిల్లా,మే28(ప్రజాక్షేత్రం ):**

బాపట్ల పట్టణంలోసినిమా థియేటర్లలో పరిశుభ్రత లోపించిన ప్రేక్షకులకు అసౌకర్యం కలిగించిన థియేటర్ల యాజమాన్యంపై చర్యలు తీసుకుంటామని బాపట్ల సబ్ డివిజన్ ఇంచార్జ ఆర్టీవో లవన్న అన్నారు. బుధవారం ఆయన సిబ్బందితో కలిసి బాపట్ల పరిధిలోని పలు సినిమా థియేటర్లలో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.బాత్రూములు ఆపరశుభ్రంగా ఉండడంతో థియేటర్ యాజమాన్యాన్ని మందలించారు.థియేటర్లకు వచ్చే ప్రేక్షకుల వద్ద టికెట్ల రుసుము అధికంగా వసూలు చేసిన,తినుబండారాల ధరలను అధికంగా వసూలు చేసిన సహించేది లేదన్నారు. కూల్ డ్రింక్స్,తినుబండారాల ధరలను థియేటర్లలో ప్రదర్శించాలని అధిక ధరలకు విక్రయిస్తున్నారని ఫిర్యాదులు వస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇకపై దియేటర్లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తామని సినిమా వీక్షించేందుకు వచ్చే ప్రేక్షకులకు ఎటువంటి ఆటంకం కలిగించిన,పరిశుభ్రత కల్పించకపోయిన ప్రభుత్వ ఆదేశాలు మేరకు ముందుకు సాగుతామన్నారు.ఈ తనిఖీలలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## పెద్దమందడి విత్తన టాస్క్ ఫోర్స్ టీమ్ తనిఖీలు

**పెద్దమందడి,మే 28(ప్రజాక్షేత్రం ):**పెద్దమందడి మండల విత్తన టాస్క్ ఫోర్స్ టీమ్ పెద్దమందడి మరియు మణిగిల్ల గ్రామాల్లోని ప్రత్తి విత్తనం డీలర్స్ షాప్స్ లో వ్యవసాయ మరియు పోలీస్ శాఖ సంయుక్తంగా విత్తన తనిఖీలు చేయడం జరిగింది. విత్తన డీలర్స్ నకిలీ విత్తనాలు అమ్మవద్దని,అమ్మితే విత్తన చట్టం ప్రకారం శిక్షర్హులు అవుతారని పలు సూచనలు చేయడం జరిగింది.ఈ టాస్క్ ఫోర్స్ టీమ్ లో పెద్దమందడి వ్యవసాయధికారి సైదులు యాదవ్,ఎస్సై శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.





URVASHI RAUTELA

# ‘పుష్ప’లో షెకావత్ రోల్ నాదే





అల్లు అర్జున్, సుకుమార్ కాంబినేషన్లో వచ్చిన ‘పుష్ప’, ‘పుష్ప 2’ చిత్రాలు ఎంత బ్లాక్‌బస్టర్ అయ్యాయో తెలిసిందే. ఐకాన్ స్టార్‌గా ఉన్న అల్లు అర్జున్ ఈ దెబ్బతో పాన్ ఇండియా స్టార్ అయిపోయాడు. ముఖ్యంగా ‘పుష్ప 2’ అయితే బాక్సాఫీస్‌ని ఊచకోత కోస్తూ ఏకంగా రూ.1800 కోట్లకు పైగా కలెక్షన్లు రాబట్టింది. ఇందులో అల్లు అర్జున్ పాత్ర ఎంత హైలెట్ అయిందో పోలీస్ ఆఫీసర్ భన్వర్‌సింగ్ షెకావత్ రోల్ కూడా అంతే హిట్ అయింది. ‘పుష్ప’ క్లైమాక్స్‌లో ఎంట్రీ ఇచ్చిన షెకావత్ ‘పార్టీ లేదా పుష్పా’ అంటూ ఒక్క డైలాగ్‌తోనే ఫేమస్ అయిపోయాడు. ఇక ‘పుష్ప 2’లో షెకావత్ రోల్ గట్టిగానే ప్లాన్ చేశాడు సుక్కూ. తనను అవమానించి బట్టలూడదీసిన పుష్పపై ప్రతీకారంతో ఆయన చేసే పనులు హైలెట్‌గా నిలుస్తాయి. ఎర్రచందనం దుంగలు పట్టుకునే సీన్, షెకావత్‌కి పుష్ప సారీ చెప్పే సీన్, ఆ వెంటనే పుష్ప తిరిగొచ్చి కారుతో ఢీకొట్టి స్విమ్మింగ్‌పూల్‌లో మూత్రం పోసే సీన్, చివరికి పుష్ప చేతిలో ఓడిపోయి తనని తానే ఆత్మాహుతి చేసుకునే సీన్... ఇలా షెకావత్ కనిపించే అన్ని సీన్లు హైలెట్‌గానే ఉంటాయి. భన్వర్‌సింగ్ షెకావత్ పాత్రలో మలయాళ యాక్టర్ ఫహాద్ ఫాజిల్ నటించాడు. అయితే అన్నీ అనుకున్నట్లుగా జరిగితే ఈ పాత్ర ఓ తెలుగు హీరో వేసేవాడట. అతడెవరో కాదు నారా రోహిత్. ఈ విషయాన్ని ఆయనే స్వయంగా చెప్పారు. ‘భైరవం’ ప్రమోషన్లతో బిజీగా ఉన్నా నారా రోహిత్ ఓ ఇంటర్వ్యూలో దీని గురించి చెప్పగా ప్రస్తుతం వైరల్‌గా మారింది. ‘ కరోనా టైమ్‌లో నేను మీసాలతో ఉన్న ఓ ఫోటోని నాకు పంపించిన ప్రొడ్యూసర్ ఆ రోల్ గురించి చెప్పారు. నాకు కూడా నచ్చడంతో చేస్తానని చెప్పేశా. అయితే ‘పుష్ప’ని పాన్ ఇండియా లెవల్‌లో తీస్తుండటంతో అన్ని భాషల నటులు ఉండాలని అనుకుని భన్వర్‌సింగ్ షెకావత్ రోల్‌కి ఫహాద్ ఫాజిల్‌ని తీసుకున్నారు’ అని చెప్పుకొచ్చారు నారా రోహిత్. ఈ విషయం తెలుసుకున్న సినీ ప్రేక్షకులు నారా రోహిత్‌కి మంచి రోల్ మిస్ అయిందని కామెంట్లు పెడుతున్నారు.



# నా జీవితంలో తొలిముద్దును మరిచిపోలేను

హీరో నాగచైతన్య, హీరోయిన్ సమంతల బంధం గురించి అందరికి తెలిసిన విషయమే. ప్రేమించి పెళ్లి చేసుకున్న ఈ జంట కొన్ని సంవత్సరాలకే విడాకులు తీసుకోవడం జరిగింది. తెలుగు ఇండస్ట్రీలో సమంత నాగ చైతన్య జంట బెస్ట్ పెయిర్‌గా నిలుస్తుందని అంతా భావించారు. కానీ వీరి మధ్య విభేదాలు రావడంతో విడాకులు తీసుకుని ఎవరి జీవితాన్ని వారు కొనసాగిస్తున్నారు. అయితే విడాకుల విషయంలో అభిమానులు రెండు వర్గాలుగా విడిపోయి.. సమంతది తప్పంటే.. లేదు నాగ చైతన్యదే తప్పని సోషల్ మీడియా వేదికగా యుద్ధం చేసుకున్నారు. విడాకులపై నాగ చైతన్య ఎప్పుడు మాట్లాడింది లేదు. కానీ సమంత మాత్రం తన సినిమాల విడుదల సమయంలో పరోక్షంగా విడాకులపై స్పందిస్తూ వస్తున్నారు. అయితే వారిద్దరు తిరిగి కలిస్తే చాలా బాగుంటుందని అభిమానులు కోరుకున్నారు. ఇదిలా ఉంటే గతంలో నాగ చైతన్య మాట్లాడిన ఓ వీడియో ఒకటి ఇప్పుడు వైరల్‌గా మారింది. పెళ్లి తర్వాత నాగ చైతన్య రానా నిర్వహించిన ఓ షోలో పాల్గొన్నారు. ఆ సమయంలో ఆయన తన తొలి ముద్దు అనుభవం గురించి చెప్పారు. తొమ్మిదో తరగతిలోనే తన మొదటి ముద్దు ఇచ్చిన విషయాన్ని నాగ చైతన్య బయటపెట్టారు. "ఆ ముద్దు నా జీవితమంతా పని చేసింది" అని నవ్వుతూ నాగ చైతన్య చెప్పుకొచ్చారు. ఇదే సమయంలో ఓ అభిమాని తనతో మాట్లాడుతూ "సమంత కంటే మీరే తెల్లగా ఉన్నారని చెప్పడం కూడా మర్చిపోలేని జ్ఞాపకం" అన్నారు. ఈ ఇంటర్వ్యూ జరిగే సమయానికి నాగ చైతన్య, సమంత కలసే ఉన్నారు. వీరిద్దరు కలిసి నటించిన మొదటి సినిమా ఏ మాయ చేశావేలోనే ఈ జంట ఓ రేంజ్‌లో రెచ్చిపోయారు. ఈ మూవీలో చైతూ, సమంత రొమాన్స్ సీన్లు ఇప్పటికీ ఆకట్టుకుంటూనే

# బాలయ్యకు బ్యూటీ స్ట్రాంగ్ కౌంటర్

ఇటీవల ఫ్రాన్స్‌లో జరిగిన కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో బాలీవుడ్ సినీ తారలు స్పెషల్ దుస్తులు ధరించి స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచారు. అయితే ఈ వేడుకల్లో బాలయ్య బ్యూటీ ఊర్వశి రౌటేలా కూడా పాల్గొని సందడి చేసింది. అయితే, బాలీవుడ్ నటి ఊర్వశీ రౌతేలా ఆ వేదిక దగ్గర ఫొటోలకు పోజిలివ్వడంపై విమర్శలు ఎదురయ్యాయి. పొడవాటి వెస్ట్రన్ వేర్ డ్రెస్‌లో వచ్చిన ఊర్వశీ తాను ఫొటోలు దిగేసమయంలో అక్కడి వారికి అంతరాయం కలిగించారని కొందరు విమర్శించారు. దీనికి సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. తాజాగా ట్రోల్స్‌ను ఖండిస్తూ ఆమె పోస్ట్ పెట్టారు. తాను కేన్స్‌లో అన్ని నియమాలు పాటించానని చెప్పారు. ‘‘నా ఫొటోషూట్ కారణంగా మెట్లపై దారిని బ్లాక్ చేశానంటూ తప్పుగా ప్రచారం చేస్తున్నారు. కానీ, నిజం ఏంటంటే.. అక్కడ ఫొటోలు దిగడానికి నేను అనుమతి తీసుకున్నాను. కేన్స్ వేడుకలో ప్రతి నియమాన్ని నేను కచ్చితంగా పాటించాను. ఎంతో గౌరవంగా ఆ వేడుకలకు హాజరయ్యాను. ఈ విమర్శలకు ప్రధానకారణం అసూయ మాత్రమే. ఇలాంటి ట్రోల్స్‌ను నేను పట్టించుకోను. ఇవి నా విజయాన్ని ఆపలేవు. మీరు నన్ను ఎంత ట్రోల్ చేసినా నేను అందరిలా తిరిగి మిమ్మల్ని ట్రోల్ చేయడం కోసం డబ్బులు వృథా చేసుకోను’’ అంటూ తన పోస్టులో రాసుకొచ్చారు. దీంతో తనని ట్రోల్స్ చేసే వారికి ఇది గట్టి కౌంటర్‌గానే చెప్పవచ్చు.

# అందగత్తెల వెంటపడుతున్న అదృష్టం (రుక్మిణీ వసంత్)



ప్రజంట్ టాలీవుడ్ లో మొత్తం కన్నడ భామల హవా నడుస్తోంది. గతంలో మలయాళ బ్యూటీలు హల్‌చల్ చేయగా ఇప్పుడు కన్నడ హీరోయిన్‌ల వెంట మన తెలుగు దర్శక నిర్మాతలుపడుతున్నారు. రష్మిక మందానా, ఆషికా రంగనాథ్, శ్రద్ధా శ్రీనాథ్, నభా నటేష్ ఇలా చాలామంది కన్నడ హీరోయిన్లు టాలీవుడ్‌లో క్రేజ్ తెచ్చుకుంటున్నారు. ప్రస్తుతం ఈ లిస్టులో ‘సప్త సాగరాలు దాటి’ మూవీతో ప్రేక్షకుల్ని మెస్మరైజ్ చేసిన రుక్మిణీ వసంత్ చేరింది. ఎన్టీఆర్‌నీల్ సినిమాలో ఛాన్స్ కొట్టేసిన ఈ బ్యూటీకి మరిన్ని తెలుగు చిత్రాల్లో అద్భుతమైన ఆఫర్స్ తలుపు తడుతున్నాయి. చాలా సింపుల్ గా కనిపిస్తూనే, చూపులన్నింటినీ తన చుట్టూ తిప్పుకోవడం ఆమె ప్రత్యేకత. సహజమైన నటన హావభావ విన్యాసం ఆమెకి మంచి మార్కులు,మరింత క్రేజ్ ను తెచ్చిపెడుతున్నాయి. దాంతో అదృష్టం కూడా ఇప్పుడు అందగత్తెల వెంటనే పడుతోందని అంతా చెప్పుకుంటున్నారు. ఆల్రెడీ విజయ్ సేతుపతితో కలిసి నటించిన రుక్మిణి, శివకార్తికేయన్ తో కలిసి 'మదరాసి'లో నటించింది. సెప్టెంబర్ 5వ తేదీన ఈ సినిమా విడుదల కానుంది. అలాగే త్రివిక్రమ్ వెంకటేశ్ కాంబినేషన్లోను, సందీప్ రెడ్డి వంగా ప్రభాస్ కాంబినేషన్లోను ఆమె పేరు వినిపిస్తోంది. చూస్తుంటే రుక్మిణీ వసంత్ కన్నడలో కంటే ఎక్కువగా తెలుగులో బిజీ అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి మరి.

# పవన్ కల్యాణ్ చెప్పినట్లే చేద్దాం

తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలను ఎవరికి వారు వ్యక్తిగతంగా కాకుండా ఫిలిం ఛాంబర్ ద్వారానే కలవాలని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ స్పష్టం చేశాడు. తన సినిమా టికెట్ల ధర విషయం అయినా సరే సరైన ప్రక్రియ ద్వారానే ముందుకెళ్లాలని అతడు అన్నాడు. దీనిని కూడా దిల్ రాజు స్వాగతించాడు. ఇది పరిశ్రమకు శాశ్వత దిశను ఇస్తుందని అన్నాడు. తెలుగు చిత్ర పరిశ్రమ ప్రభుత్వాలతో కలిసి ముందుకెళ్లాలని, ఆ దిశగా తొలి అడుగు వేసిన పవన్ కల్యాణ్ కు కృతజ్ఞతలు చెప్పారు. సినిమా ప్రేక్షకులను థియేటర్లకు తిరిగి రప్పించడానికి పవన్ చేసిన సూచనల్లో ఒకటి థియేటర్లో తినుబండారాలు, పానీయాల ధరలను తగ్గించడం. ఈ సలహాతో దిల్ రాజు కూడా ఏకీభవించాడు. ఈ ధరలను అందరికీ అందుబాటులోకి తేవాలన్న పవన్ నిర్ణయం అభినందనీయం అని అన్నాడు. దీనిని స్వాగతించి కలిసికట్టుగా ముందుకు సాగాలని పిలుపునిచ్చాడు. ఇక ప్రేక్షకుల థియేటర్లకు రావడం తగ్గిపోవడానికి మరో ప్రధాన కారణం.. కొత్త మూవీస్ చాలా త్వరగానే ఓటీటీలోకి అడుగుపెడుతుండటం. దీంతో దీనిపైనా ఓ నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉందని దిల్ రాజు అభిప్రాయపడ్డాడు. ఓటీటీలోకి ఎంతకాలం తర్వాత సినిమా వెళ్లాలో అందరం కలిసికట్టుగా నిర్ణయం తీసుకోవాలని అన్నాడు. అంతేకాదు ప్రేక్షకుడికి థియేటర్లలో సినిమా చూసే అనుభూతి ఎలాంటిదో అర్థవంతంగా తెలియజేయాలని కూడా స్పష్టం చేశాడు.



Printed, Published and Owner by K PRAVEEN KUMAR, Printed at M R Publications, #6-31880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Hyderabad, Telangana 500070. Published at H.NO. 2-50 Shankar pally, Ranga Reddy, Hyderabad, Telangana 501203. Editor : K PRAVEEN KUMAR.
Phone number 9177920459, email id : prajakshetram1@gmail.com, https://prajakshetram.in, RNI NO. TELTEL/12330